ప్రజాశక్తి

శుక్రవారం 21 మార్చి 2025   8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

గంజాయి మూకల పనే...

● దళిత బాలిక జీవితంతో ఆటలు ● మూడు రోజులు నిర్బంధించి సామూహిక అత్యాచారం
● ఇద్దరు నిందితుల అరెస్టు ● అంతా పాత నేరస్తులే..

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం మండలం వీరపనేనిగూడెంలో దళిత బాలికపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనలో నిందితులంతా గంజాయి కేసుల్లో ఉన్న పాత నేరస్థులేనని తెలుస్తోంది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ దారుణంపై పోలీసుల దర్యాప్తులో అనేక కొత్త విషయాలు బయటపడుతున్నాయి. సేకరించిన వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరుకు చెందిన బాలిక ఈనెల 9న వీరపనేనిగూడెంలో స్నేహితురాలి ఇంటికి వచ్చింది. నాలుగు రోజులు ఉన్న తర్వాత ఆగ్రామం నుండి రాత్రి సమయంలో కనబడకుండా అదృశ్యమైంది. ఈనెల 14వ తేదీ సాయంత్రం బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి 8 పోలీసు బృందాలతో గాలించారు. 13వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో ఆ దళిత బాలికను అదే గ్రామానికి చెందిన యువకులు బాలుడు (15), షేక్ అబ్దుల్ రజాక్ స్థానిక జడ్పీ పాఠశాల రోడ్డు మీదుగా ఏపీఐఐసీ పారిశ్రామికవాడలోకి తీసుకెళ్లారు. ఆరోజు రాత్రి నుంచి 14వ తేదీ మధ్యాహ్నం వరకు ఆమెను అక్కడ పొదల్లోనే నిర్బంధించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బాణావతు లక్ష్మణ జితేంద్రకుమార్, కొండేటి అనిల్ కుమార్‌కు అప్పగించారు. బాలికను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్న వీరిద్దరూ కేసరపల్లిలోని ఖాళీగా ఉన్న గదికి తీసుకెళ్లారు. ఈవిషయాన్ని వారి స్నేహితులైన ఉయ్యూరు నవీన్ కుమార్, పరసా సంజయ్ వర్ధన్, పగడాల హర్షవర్ధన్, పరసా రాజేష్‌లకు చెప్పారు. బాలికకు బిర్యానీ పెట్టి, గంజాయి ఇచ్చి 14వ తేదీ రాత్రి నుంచి మూడు రోజులపాటు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈనెల 17వ తేదీ రాత్రి ఆ బాలికను మాచవరం పోలీస్ స్టేషన్‌కు ఓ ఆటో డ్రైవర్ తీసుకువచ్చినట్లు సమాచారం అందింది. ఆత్కూర్ ఎస్ఐ, బాలిక తల్లిదండ్రులు అక్కడికి వెళ్లారు. అక్కడి నుండి తల్లిదండ్రులు ఆ బాలికను పెద్దవుటపల్లిలోని బంధువుల ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ తనకు కడుపులో నొప్పి వస్తున్నట్లు తల్లికి చెప్పింది. దీంతో ఆత్కూరు పోలీసులకు విషయం చెప్పారు. వారు వెంటనే బాలికను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి పరీక్షల నిమిత్తం పంపారు. కొంతమంది తనపై అత్యాచారం చేసినట్లు ఆ బాలిక మహిళా ఎస్ఐకు వివరించింది. మహిళా ఎస్ఐ విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. కేసును అత్యాచారం కేసుగా మార్చి విచారణ చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల ఆచూకీ కోసం నిఘా పెట్టారు.



అరెస్టు చేసిన నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి మాట్లాడుతున్న ఎస్‌పి గంగాధరరావు

అంతా గంజాయి బ్యాచే

బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన యువకులంతా గంజాయికి అలవాటు పడిన వారేనని తెలిసింది. గంజాయి విక్రయిస్తూ వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నారు. గంజాయి ఎక్కువగా విక్రయించే ప్రాంతాల్లో కేసరపల్లి, వీరపనేనిగూడెం, తేలప్రోలు, వి.ఎన్.పురం ప్రధానమైనవి. నిందితులు ఎనిమిది మంది ఈ మూడు గ్రామాలకు చెందినవారే కావడం విశేషం. గంజాయిని విక్రయించే కేసరపల్లికి చెందిన కొండేటి అనిల్ కుమార్‌పై కంకిపాడు, గన్నవరం, ఆగిరిపల్లి పోలీస్‌స్టేషన్లో ఏడు కేసులున్నాయి. అనిల్ నుంచి గంజాయి కొనుగోలు చేసి వీరపనేనిగూడెంలో లక్ష్మణ జితేంద్రకుమార్, తేలప్రోలులో పగడాల హర్షవర్ధన్ (సిద్ధూ) పలువురు యువకులకు విక్రయిస్తుంటారు. ఈక్రమంలో లక్ష్మణ జితేంద్రకుమార్, పరసా రాజేశ్, తాపీ పనిచేసే అబ్దుల్ రజాక్, ఉయ్యూరు నవీన్ కుమార్, పరసా సంజయ్, బాలుడు స్నేహితులుయ్యారు. తొలుత బాలుడు, రజాక్ నుంచి విషయం తెలుసుకున్న లక్ష్మణ జితేంద్ర, అనిల్ పథకం ప్రకారం బాలికను మూడు రోజులపాటు గదిలో ఉంచి అత్యాచారం చేశారు. లక్ష్మణ జితేంద్ర కుమార్ క్యాటరింగ్ పనులు నిర్వహిస్తుంటాడు. ఇతడిపై విజయవాడ మాచవరం, గన్నవరం, ఆత్కూరు స్టేషన్లో గంజాయి తదితర కేసులున్నాయి. ఆటో డ్రైవర్‌గా పనిచేసే హర్షవర్ధన్ అలియాస్ సిద్ధూపై ఆత్కూరు, హనుమాన్ జంక్షన్ పోలీసు స్టేషన్లో నాలుగు గంజాయి కేసులున్నాయి. తాపీ పనులు చేసే వీరపనేనిగూడేనికి చెందిన ఉయ్యూరు నవీన్ కుమార్, పరసా సంజయ్ వర్ధన్, పరసా రాజేశ్, అబ్దుల్ రజాక్‌పై ఆత్కూరు స్టేషన్లో ఒక్కో గంజాయి కేసు నమోదైంది. కేసరపల్లికి చెందిన కొండేటి అనిల్ కుమార్‌పై గన్నవరంలో 4, ఆగిరిపల్లిలో 1, కంకిపాడు-1 చొప్పున ఆయా స్టేషన్లో మత్తుపదార్థాల విక్రయంపై ఎన్‌డిపిఎస్ కేసులున్నాయి.

ఇద్దరు అరెస్టు

బాలికపై సామూహిక అత్యాచారం కేసులో అదే గ్రామానికి చెందిన ఇద్దరు నిందితులు బాణావతు లక్ష్మణ జితేంద్ర కుమార్, పగడాల హర్షవర్ధన్‌ను అరెస్టు చేశారు. ఈ కేసులో మొత్తం 8 మందిని నిందితులుగా గుర్తించారు. మిగిలిన ఆరుగురి కోసం గాలిస్తున్నారు. బాలికను నిర్బంధించిన వీరపనేనిగూడెం, కేసరపల్లి పరిసరాలను ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్, ఎస్‌పి గంగాధరరావు, డిఎస్‌పి చలసాని శ్రీనివాసరావు పరిశీలించారు.

ఇళ్ల స్థలాల కోసం ర్యాలీ

విజయవాడ రూరల్ : ఇళ్ల స్థలాల కోసం పేద మహిళలు ఆందోళన బాట పట్టారు. విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామంలో గురువారం ఇళ్ల స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం పతాకాలతో వందలాదిగా పేద మహిళలు ర్యాలీ జరిపారు. గత ప్రభుత్వం ప్రకటించిన అర్హులైన 286 కుటుంబాల వారికి స్థానిక కుక్కలవారి కుంటలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పెద్దపెట్టున నినదించారు. తమకు అందుబాటులో ఉండే చోటే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జి.వి.రంగారెడ్డి మాట్లాడుతూ మూడేళ్లకుపైగా పేదలు ఇళ్ల స్థలాల కోసం పోరాడుతున్నారని అన్నారు. ఆందోళనకారుల వద్దకు మండల



తహశీల్దారు, పోలీసు అధికారులు వచ్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాతంగి ఆంజనేయులు, పోరాట కమిటీ నాయకులు దావు శ్రీనివాసరావు, పండూరి కళావతి, జమున, విజయ, అవిశ్రాంతమ్మ, సట్టు శ్రీనివాసరావు, సీహెచ్.రాంబాబు, సురేష్, అజయ్ పాల్గొన్నారు.

విఎంసి బడ్జెట్‌పై కసరత్తు పూర్తి

● ఆదాయం రూ.1300 కోట్లు ? ● ఖర్చులు రూ.1400 కోట్లు !
● పన్నుల మోతకు ప్రణాళిక !! ● 22న బడ్జెట్ సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ 2025-26 సంవత్సరపు బడ్జెట్‌ను ఈనెల 22వ తేదీన కౌన్సిల్‌లో ప్రవేశపెట్టనున్నారు. నూతన బడ్జెట్ ప్రజలపై భారాల మోపే దిశగా ఉండబోతున్నట్లు తెలిసింది. జనవరి, ఫిబ్రవరిలో కౌన్సిల్‌కు రావాల్సిన బడ్జెట్ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ఆలస్యమైంది. గత అనుభవాల దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి న్యాయబద్ధంగా విఎంసికి రావాల్సిన గ్రాంట్లు అనుకున్న మేరకు రావనే నిర్ణయానికి వచ్చిన పాలకవర్గం, అధికారులు పన్నుల మోత, అభివృద్ధికి నిధులు కోత విధించినట్లు తెలిసింది. బడ్జెట్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, తీసుకోబోయే జాగ్రత్తలు, సభ్యులడిగే ప్రశ్నలకు సమాధానాలపై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ ధ్యానచంద్ర విఎంసిలోని ఆయా శాఖల ఉన్నతాధికారులతో గురువారం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. దీనిలో పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో నగరపాలక సంస్థలో గత ఎనిమిది నెలల నుండి రాజకీయ అనిశ్చితి నెలకొంది. ఆమాటకొస్తే...ఏడాది నుంచి కూడా పాలనాపరంగా స్తబ్ధత నెలకొంది. ఒక అడుగు ముందుకు, ఆరడుగులు వెనక్కి అన్న రీతిలో విఎంసి పాలనా తీరు తయారైంది. ఈనేపథ్యంలో శనివారం ప్రవేశపెట్టనున్న బడ్జెట్ నగర ప్రజలపై భారాలు పడేవిధంగా ఉందని చర్చ జరుగుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరపు ఆదాయ-వ్యయాల అంచనాలు, అలాగే 2024-25 సవరించిన బడ్జెట్ అంచనాల తీరును పరిశీలిస్తే... నగర ప్రజలపై సేవల రూపంలో భారాలుపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రాంట్లు, కంట్రిబ్యూషన్లు తదతర రూపాల్లో నగరపాలక సంస్థకు మంజూరు కావాల్సినవి క్రమంగా తగ్గిపోతూ...వివిధ రకాల పన్నుల మోత నగర ప్రజలపై మోపేందుకు కౌన్సిల్‌లోని పాలకవర్గం బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిసింది. ఇదే క్రమంలో బడ్జెట్‌లో చూపిన భారాలపై ప్రధాన ప్రతిపక్ష టిడిపి కూడా నోరుమెదిపే పరిస్థితి లేకుండాపోయినట్లు సమాచారం. నూతన బడ్జెట్‌లోని ఆదాయ-వ్యయాలను పరిశీలిస్తే... రాబడి కన్నా..ఖర్చులే ఎక్కువ చూపించినట్లు విశ్వసనీయ సమాచారం. సుమారు రూ.1300 కోట్ల మేర ఆదాయాలు, రూ.1400 కోట్లకు పైగా ఖర్చులు చూపించినట్లు తెలిసింది. వీటిల్లో రెవెన్యూ ఆదాయాల రూపంలో సుమారు రూ.800 కోట్లు, కాపిటల్ ఆదాయాలు రూ.450 కోట్లకు పైగా, డిపాజిట్లు, అడ్వాన్స్‌లు రూ.40 కోట్లు మేర రావచ్చునని అంచనా వేసినట్లు తెలిసింది. అలాగే రెవెన్యూ ఖర్చుల రూపంలో రూ.700 కోట్లు, క్యాపిటల్ ఖర్చులు రూ.700 కోట్లు, లోన్ రీపేమెంట్లు రూ.9 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్‌లు రూ.40 కోట్ల మేర ఖర్చులు ఉండవచ్చునని అంచనా వేసినట్లు సమాచారం. ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాలపై పన్నులు, సేవా పన్నులు పెంచే దిశగా బడ్జెట్ ఉన్నట్లు తెలిసింది. చివరకు ఖర్మల భవనాల అద్దెలు సైతం పెంచాలని నిర్ణయించినట్లు సమాచారం. పార్కులు, ఇతర అభివృద్ధి పనులకు, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు కోత విధించాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం.

ముగిసిన ప్రజాప్రతినిధుల క్రీడా సంబరాలు

వార్త మెయిన్‌లో

టెన్నిస్ కోర్టులకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - ఉయ్యూరు : రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎమ్‌డి.ఫరూక్ గురువారం కృష్ణాజిల్లా ఉయ్యూరులో అడుసుమిల్లి గోపాలకష్ణయ్య, చెరకు రైతుల సిద్ధార్థ కళాశాల ప్రాంగణంలో మూడు టెన్నిస్ కోర్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ స్త్రీ పురుషులు అనే బేధం లేకుండా అన్ని వయసుల వారు ఆడుకునే విధంగా టెన్నిస్ కోర్టులను ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. ఇందుకు దాతలు ముందుకు రావడం హర్షణీయమన్నారు. నిత్యజీవితంలో వ్యాయామం ఒక భాగమైందని, ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజూ కనీసం అరగంటపాటు శారీరక వ్యాయామానికి కేటాయించాలని సూచించారు. ఉయ్యూరు అనగానే చక్కర కర్మాగారం, సిద్ధార్థ కళాశాల గుర్తుకొస్తాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు హయాం నుండీ ఉయ్యూరు పరిసర ప్రాంతాలు తనకు సుపరిచితమేనని అన్నారు. మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో పెనమలూరు ఎంఎల్ఎ బోడె ప్రసాద్, సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, ఎపి లాన్ టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య, అర్జున అవార్డు గ్రహీత, ఎపి ఏషియన్ గోల్డ్ మెడలిస్ట్ మైనేని సాకేత్ తదితరులు పాల్గొన్నారు.





21-3-2025 శుక్రవారం
ఇఫ్తార్ (సాయంత్రం) : 6.23
22-03-2025 శనివారం
సహర్ (ఉదయం) : 4.53

ఇంటికో పారిశ్రామికవేత్త ఉండాలి : మంత్రి కొండపల్లి

ప్రజాశక్తి - విజయవాడ : ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త సాధనకు స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లు, మేనేజర్లతో రెండు రోజులపాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన వర్క్ షాప్‌కు మంత్రి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26లో స్వయం సహాయక సంఘాల వారీగా రుణ ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలు మరియు గ్రామ సంఘాల ఆర్థిక దావాదేవీలను ఎప్పటికప్పుడు నమోదు చేసే విధంగా సమగ్రంగా పర్యవేక్షణ చేయాలని మంత్రి ఆదేశించారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సంఘాల పుస్తకాలను అంతర్గత ఆడిట్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బోగస్ గ్రూపులు ఏర్పాటు చేసుకొని బ్యాంకు నుండి అక్రమంగా రుణాలు పొందడాన్ని పూర్తిగా నివారించాలని అన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, అజ్జంపూడి

ఆర్.ఓ.సి. నెం. 11/2025 **తేది : 19-3-2025**

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, అజ్జంపూడి గ్రామపంచాయతీ నందు ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను వ్యక్తిగత సీల్డు టెండర్లను ది. 24-3-2025 సోమవారం ఉదయం 10-30 గం.ల నుండి మధ్యాహ్నం 12-30 గం.ల వరకు పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 1-00 గం.కు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	కావల్సిన వ్యక్తులు	పనికాలము	ధరావత్తు
1.	పిడబ్ల్యుఎస్ స్కీమ్ మోటార్ ఆపరేటర్ మరియు ఎలక్ట్రీషియన్	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.500/-
2.	పారిశుధ్య నిర్వహణ	3	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.500/-

నోట్ : 1) ప్రస్తుతం పనిచేయు వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి చెల్లింపులు జరుపబడును.

సం॥ కంచర్ల చిన్న అబ్బాయి
సర్పంచ్
గ్రామపంచాయతీ, అజ్జంపూడి

సం॥ ఎ.నాగలక్ష్మి
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, అజ్జంపూడి

గ్రామపంచాయతీ కార్యాలయం, చిక్కవరం

ఆర్.ఓ.సి. నెం. 11/2025 **తేది : 19-3-2025**

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, చిక్కవరం గ్రామపంచాయతీ నందు ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను వ్యక్తిగత సీల్డు టెండర్లను ది. 24-3-2025 సోమవారం ఉదయం 10-30 గం.ల నుండి మధ్యాహ్నం 12-30 గం.ల వరకు పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 1-00 గం.కు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరం	కావల్సిన వ్యక్తులు	పనికాలము	ధరావత్తు
1.	పిడబ్ల్యుఎస్ స్కీమ్ మోటార్ ఆపరేటర్	2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.500/-
2.	వీధి దీపాల నిర్వహణ పనులు మరియు ఎలక్ట్రీషియన్	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.500/-
3.	పారిశుధ్య నిర్వహణ	2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.500/-

నోట్ : 1) ప్రస్తుతం పనిచేయు వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి చెల్లింపులు జరుపబడును.

సం॥ అన్నే లక్ష్మణరావు
సర్పంచ్
గ్రామపంచాయతీ, చిక్కవరం

సం॥ ఎస్.హర్షవర్ధని
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, చిక్కవరం

గ్రామ పంచాయతీ కార్యాలయం - కమ్మవారిపాలెం

నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా.

ఆర్ఓసి.నెం.. **తేదీ. 20.3.2025.**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, కమ్మవారిపాలెం గ్రామ పంచాయతీ సంబంధించి ఈ దిగువ ఉదహరించిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు ఏజెన్సీ పద్ధతి ద్వారా వ్యక్తులు సప్లయి చేయుటకు మరియు ఇతర పనులకు ది. 24-3-2025వ తేదీ ఉదయం గం. 11.00 నుండి మధ్యాహ్నం గం. 1.00ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు షెడ్యూల్డు దాఖలా ధరావత్తు చెల్లించి నిర్ణీత నమూనా నందు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు సాయంత్రం గం. 2.30 ని. లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లు స్వీకరించుట లేక తిరస్క రించుటకు ఏ విధమైన కారణం చూపక వాయిదా అధికారము పంచాయతీ కార్యదర్శి వారికి కలదు. వివరములకు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొన వచ్చును.

కాలపరిమితి ది.01.4.2025 నుండి ది. 31.3.2026 వరకు

వ. నెం.	వివరము	ధరావత్తు
1.	వీధిలైట్ల నిర్వహణ .. ఒకరు	రూ. 1000/-
2.	పారిశుద్ధ్య పనుల నిర్వహణ.. ఒకరు	రూ. 1000/-

గమనిక: 1.గతంలో గ్రామ పంచాయతీలో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును.
3.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపబడును.

సం॥ పెంటమాల నిర్మల
సర్పంచ్, కమ్మవారిపాలెం,

సం॥ ఆకుల. హనుమంతరావు,
పంచాయతీ కార్యదర్శి, కమ్మవారిపాలెం.

గ్రామ పంచాయతీ కార్యాలయం - ఐతవరం

నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా.

ఆర్ఓసి.నెం.. **తేదీ. 20.3.2025.**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం ఐతవరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2025-26 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది. 24.3.2025 వ తేదీన ఉదయం 12.00 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మద్యాహ్నం గం. 2.00.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తి వివరాలు ఆఫీసు పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

కాలపరిమితి ది.01.4.2025 నుండి ది. 31.3.2026 వరకు

వ. నెం.	వివరము	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు ముగ్గురు (3)	రూ. 1000/-
2.	వీధి విద్యుత్ దీపాలు నిర్వహణ ఒకరు	రూ. 1000/-
3.	మంచినీటి నిర్వహణ కు ఒకరు	రూ. 1000/-

గమనిక: 1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును
3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు.
4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను

సం॥ నాయుడు ఉదయలక్ష్మి
సర్పంచ్, ఐతవరం

సం॥ ఎం.జీవన జ్యోతి
పంచాయతీ కార్యదర్శి, ఐతవరం

పొలం డాక్యుమెంట్లు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం నరశింహారావు పాలెం గ్రామానికి చెందిన ఇసుకపల్లి వెంకట్రావమ్మ (భర్త) వెంకటేశ్వర్లు పేరుతో గల పొలం ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. నలశింహారావు పాలెం గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 72 లో, ఎకరాల 2.15 సెంట్లు భూమి, డాక్యుమెంట్ నెంబర్ 976, 977/1996న కంచికచర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రర్ చేయబడింది. ది. 25.02.2025 వ తేదీన డాక్యుమెంట్ జిరాక్స్ కోసం నరశింహారావుపాలెం గ్రామం నుండి జుజ్జూరు కు బైక్ పై వెల్తుండగా, బైక్ ట్యాంక్ కవర్ లో ఉంచిన పొలం డాక్యుమెంట్ మార్గమద్యలో జారిపోయింది. పై పేరుతో గల పొలం డాక్యుమెంట్ దొరికినవారు 8143522553 నెంబర్ కు సమాచారం అందించగలరు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VIZIANAGARAM
I.A.545/2022 in O.S.467/2012

Between:
Gurajada Madhusudana Rao ...Petitioner/2nd Defendant
And:
Gurajada Venkata Lakshmi and 2 others ...Respondents/Plaintiffs
Gurajada Meenakshi and 3 others ...Respondents/Defendants 1,3 to 5

NOTICE

To,
R-6: Smt. Devu Pankaja Valli,
W/o. Brahmaji,
R/at D.No.9-244, Balaramunipeta,
Machilipatnam, Krishna District.

Take notice that the petitioner/2nd defendant filed the above I.A. against you, the above respondents to set aside the ex-parte decree dated 05-06-2018 passed in the above suit and the said I.A. stands posted to **08-04-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **08-04-2025 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the above I.A. will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
P. V. RAJAGOPAL,
Advocate
Visakhapatnam,
Cell: 98482 65456.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VIZIANAGARAM
I.A.544/2022 in O.S.467/2012

Between:
Gurajada Madhusudana Rao ...Petitioner/2nd Defendant
And:
Gurajada Venkata Lakshmi and 2 others ...Respondents/Plaintiffs
Gurajada Meenakshi and 3 others ...Respondents/Defendants 1,3 to 5

NOTICE

To,
R-6: Smt. Devu Pankaja Valli,
W/o. Brahmaji,
R/at D.No.9-244, Balaramunipeta,
Machilipatnam, Krishna District.

Take notice that the petitioner/2nd defendant filed the above I.A. against you, the above respondents to condone a delay of 1460 days in filing the petition to set aside the ex-parte decree dated 05-06-2018 passed in the above suit and the said I.A. stands posted to **08-04-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **08-04-2025 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the above I.A. will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
P. V. RAJAGOPAL,
Advocate
Visakhapatnam,
Cell: 98482 65456.

గ్రామపంచాయతీ కార్యాలయం, ముళ్ళపూడి

పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2025 **తేది : 12-3-2025**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, ముళ్ళపూడి గ్రామపంచాయతీకి 2025-26 సం॥నకు ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 26-3-2025వ తేదీ బుధవారం ఉదయం 11-00 గం.లకు సదరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 2-00 గం.లకు అప్పటికి హాజరైన సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములకు గ్రామపంచాయతీ కార్యాలయం పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పోస్టు వివరము	టెండరు కాలము	ధరావత్తు
1.	ఆఫీసు అటెండరు-1	01-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ.1,000/- లేక తత్సమానమైన హామీపత్రం
2.	పిడబ్ల్యుఎస్ ట్యాంకు ఆపరేటర్-1	01-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ.1,000/- లేక తత్సమానమైన హామీపత్రం
3.	వీధి లైట్లు నిర్వహణకు ఎలక్ట్రీషియన్-1	01-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ.1,000/- లేక తత్సమానమైన హామీపత్రం
4.	స్వీపరు-1	01-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ.1,000/- లేక తత్సమానమైన హామీపత్రం

గమనిక : 1) సదరు టెండరు విషయంలో గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును.
3) సదరు టెండర్ల విషయంలో గ్రామపంచాయతీ వారికి గాని వారి అనుమతి పొందిన వారికి గానీ పూర్తి అదికారము కలదు.
4) గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండర్లు ఖరారు చేయబడును.

స॥ పి.కృష్ణకుమారి,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ముళ్ళపూడి.

పురపాలక సంఘ కార్యాలయము, గుడివాడ

ఆర్.ఓ.సి.నెం.319/2017/ఏ2 **తేది.20-03-2025**

బహిరంగ వేలం నోటీసు

2025-26 సంవత్సరమునకు గుడివాడ పురపాలక సంఘం పరిధిలోని, పండ్లు మరియు కూరగాయల మార్కెట్లు, చేపలు మరియు మాంసము మార్కెట్, గొర్రెలు మరియు మేకల వధశాలల యందు రోజువారి ఆశీలు వసూలు చేసుకొను హక్కు పొందుటకు గాను ది.27-03-2025వ తేదిన గురువారము, ఉదయము 11.00 గంటల నుండి గుడివాడ పురపాలక సంఘ కార్యాలయము ఆవరణలో కమీషనరు గారిచే గాని లేక అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొను వారు ఈ దిగువ తెల్పిన విధముగా ధరావత్తు చెల్లించి, ఆస్థి సాల్వేన్సి సర్టిఫికెట్స్, ఎన్కంబ్రెన్సీ సర్టిఫికెట్స్, దస్తావేజులు ఓరిజినల్స్ దాఖలు చేయవలెను. గుడివాడ పురపాలక సంఘంనకు ఏవిధమైన బకాయిలు ఉన్నవారు పాటలో పాల్గొనుటకు అర్హులు కారు. వేలం షరతులు మరియు ఇతర వివరములు కార్యాలయము పనిచేయువేళ్ళలో రెవెన్యూ విభాగము నందు తెలుసుకొనగలరు.

వ. సంఖ్య	వేలము పాట వివరములు	ధరావత్తు సొమ్ము (రూ.)లలో	సాల్వేన్సి (రూ.)లలో
1	నాగవరప్పాడు, బేతవోలు, పెదఎఱుకపాడు, మందపాడు మరియు మల్లాయపాలెం రోడ్డు మార్జిన్ ఏరియాలలోని పండ్లు మరియు కూరగాయల డైలీ మార్కెట్ పై ఆశీలు.	40,000-00	10,00,000-00
2	మాంసము, చేపల మార్కెట్, పంది మాంసము మార్కెట్ మరియు గొడ్డు మాంసము మార్కెట్ ఆశీలు.	20,000-00	5,00,000-00
3	గొర్రెలు మరియు మేకల వధశాల ఆశీలు	10,000-00	50,000-00
4.	పశు వధశాల ఆశీలు.	5,000-00	50,000-00

నోటు :- ఏకారణము తెల్పకయే వేలము పాటను వాయిదా వేయుటకు గాని లేదా తిరస్కరించుటకు గాని కమీషనరు గారికి అధికారము కలదు.

సం॥ కమీషనరు,
గుడివాడ పురపాలక సంఘం.

శీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం

పెనుగంచిప్రోలు, యన్.టి.ఆర్.జిల్లా.

ఇ-ప్రొక్యూర్ మెంట్ కం- షార్ట్ టెండర్
File No.REV61-TEMPOTEMP(TM)/1/2024-JA 3-STAD
Computer No.57369/2023 Dt.20.03.2025
(License Bid Amounts must be exclusive of all taxes) 3rd call

వ.నెం.	ప్రక్రియ	01.4.205 నుండి ది.31.3.2026 వరకు గల కాలపరిమితికి లైసెన్స్ హక్కు (డిపాజిట్) ల వివరము.
1.	ఇ-ప్రొక్యూర్‌మెంట్-కం-సీల్డ్ టెండర్ www.apeprocurement.gov.in ది. 21.03.2025 నుండి అందుబాటులో ఉండును.	(1) లడ్డు మరియు పులిహోర ప్రసాదం తయారీ మరియు ప్యాకింగ్ (1 లక్ష డిపాజిట్ 2 సం॥ కాలపరిమితికి), (2) పూలు- పూల దండల సరఫరా (1 లక్ష డిపాజిట్) (3) క్లాత్ కవర్స్ సరఫరా (25 వేలు డిపాజిట్)
2.	దేవస్థానంకు అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లు, ఎ.సి.లను సప్లయ్ చేయుట	

టెండర్ షెడ్యూల్ ఖరీదు రూ.1000 + GST రూ. 180/-; టెండర్ షెడ్యూల్ విక్రయము ది.21.03.2025 నుండి ది.25.03.2025 సా.గం.5.00 వరకు; టెండర్ దాఖలు తేది: 26.03.2025 ఉదయం గం.11.00 లోపు ; సీల్డ్ టెండర్ తెరుచు తేది.26,03,2025 ఉ.గం.11.15 లకు మిగిలిన వివరములకు దేవస్థాన కార్యాలయ పని వేళలలో సంప్రదించండి.
పై పనుల వివరాలకై apeprocurement.in వెబ్‌సైట్ నందు పొందుపరచటమైనది.

శ్రీ అమ్మవారి సేవలో

శ్రీ జంగాల శ్రీనివాసరావు
చైర్మన్ & ధర్మకర్తల మండలి సభ్యులు

భూపతిరాజు వెంకట సత్య నాగ కిషోర్ కుమార్
డిప్యూటీ కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికారి

దావా సమను
మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.677/2022

బిట్వీన్:–
అన్నపరెడ్డి అనిల్‌కుమార్ రెడ్డి, తండ్రి. సత్యనారాయణ రెడ్డి, వయస్సు 52 సం.లు, డోర్ నెం.1-1337, టెంపుల్ స్ట్రీట్, మంగళగిరి, గుంటూరు జిల్లా...వాది
మరియు
మద్ది కోటేశ్వరరావు మరియు 3 ఇతరులు
... ప్రతివాదులు
కంద్రేగుల తాతారావు (డి2)
తండ్రి: రామయ్య, వయసు 82 సం॥లు,
డోర్ నెం.5-17-9, అజిత్ సింగ్ నగర్,
విజయవాడ-520011

పై నెంబరు దావాలో ప్రతివాది నెం.2 అనే మీకు – శ్రీ కోర్టువారు సమన్స్ పంపించినను అందుకొనక కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీకోర్టువారు ప్రతివాది నెం.2, అయిన మీకు దావా ది. 16.04.2025 వ తేదీన వాయిదా సమన్స్ ఈ వార్తా పత్రిక ద్వారా మీకు తెలియజేయమని వేసి యున్నారు. కావున, సదరు తేదీన ఉదయం 10.30 ని.లకు పై తెలిపిన కోర్టునందు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో, పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారిఉత్తర్వులతో)

వాయిదా తేది: 16-04-2025
ఉదయం 10-30 ని॥లకు
మంగళగిరి, **వాకా రామగోపాల్ గౌడ్,**
ది.21-03-2025 **వాది తరుపున న్యాయవాది**
మంగళగిరి. సెల్: 9848116475



ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి -నాగాయలంక : మండలంలోని బావదేవరపల్లి గ్రామంలో చెరువు పనులు చేస్తూ ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం జరిగింది. ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం బావదేవరపల్లి గ్రామానికి చెందిన ముమ్మారెడ్డి నరసింహా రావు అదే గ్రామానికి చెందిన అబ్రహం అనే అతని ట్రాక్టర్‌పై డ్రైవర్గా పని చేస్తున్నాడు. ఈనెల 19వ ఏదీన నరసింహారావు ట్రాక్టర్ వేసుకుని చెరువులో దుక్కు దున్నటానికి వెళ్లి మధ్యలో ఉన్న గట్టు దాటుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి తిరగబడి మృతిచెందాడు. నరసింహారావు తండ్రి అయిన మమ్మారెడ్డి బెనర్జీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌టిసి డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-చల్లపల్లి : ఓ వ్యక్తి తన గురించి అల్లరి చేస్తున్నాడని చల్లపల్లిలో ఆర్టీసీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న నాగార్జున అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేశాడు. స్థానిక నారాయణ రావు నగర్‌లో నివాసం ఉంటున్న నాగార్జున తన ఇంట్లో కుటుంబ సభ్యులు లేని సమయంలో సెల్ఫీ వీడియో చేస్తూ కలుపు మందు తాగాడు. ఒక వ్యక్తి తన గురించి అల్లరి చేస్తున్నాడని, అందుకు మనస్థాపంతో ఆత్మహత్య యత్నం చేస్తూ సెల్ఫీ వీడియో చేసి స్నేహితులకు పంపాడు. వారు హుటాహుటిన వెళ్లి పక్కనే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా మెరుగైన వైద్యం కోసం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్య సిబ్బంది అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం నాగార్జున పరిస్థితి విషమంగానే ఉంది. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌లతో జీవితాలు నాశనం : సిఐ



ప్రజాశక్తి - గుడివాడ : ఆన్లైన్ బెట్టింగ్ అనేది ఒక వ్యసనమని ఇలాంటి బెట్టింగుల వల్ల యువత జీవితాలు నాశనం అవుతున్నాయని 1టౌన్ సి.ఐ కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ ఆన్లైన్ బెట్టింగ్ వల్ల లక్షలాది రూపాయలు పోగొట్టుకొని అప్పులపాలవుతున్నారన్నారు. వాటిని చెల్లించలేక సెల్ఫీలు తీసుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఇలాంటి సమయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్‌లు ఆడినట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పారదర్శకంగా ఎఎన్ఎంల ప్రమోషన్లు : డిఎంహెచ్ఓ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధి లోని గ్రేడ్ 2 పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని కాబట్టి ఎవరు దళారులను నమ్మవద్దు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.శర్మిష్ఠ తెలిపారు. గ్రేడ్ 2 ఏ ఎన్ ఎం ,క్యాడర్ నుండి ఎం పి హెచ్ ఏ (ఎఫ్) పదోన్నతి కల్పించుటకు గాను రోస్టర్ కం మెరిట్ ప్రాతిపదికన గవర్నమెంట్ వారి ఉత్తర్వులు, నిభంధనలు ప్రకారం త్వరలో పారదర్శకంగా ఇస్తామన్నారు. ఎవరు దళారులను నమ్మవద్దు అని, ఎవరైనా ఇందు నిమిత్తం డబ్బులు అడిగినచో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం అధికారులకు తెలియజేయాలని తెలిపారు.

దొంగతనాల నియంత్రణకు చర్యలు : ఎస్ఐ



ఎస్ఐ చాణిక్య

ప్రజాశక్తి-కోడూరు : దొంగతనాలను నియంత్రించడమే ప్రధాన లక్ష్యమని, అపరచిత వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియ పరచాలని కోడూరు ఎస్సై కే చాణిక్య తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి సెలవులు రానున్న నేపథ్యంలో కోడూరు మండల ప్రజలు తీర్థయాత్రలకు, శుభకార్యములకు ,ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీస్ వారికి సమాచారం అందివ్వాలని సూచించారు. ఇంటికి తాళం వేసి వెళ్లే ముందుగానే పోలీస్ వారికి సమాచారం తెలియజేయడం వల్ల రాత్రి సమయంలో ఆ ప్రాంతంలో ప్రత్యేక పోలీస్ పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. విలువైన ఆభరణాలు, నగదు ముందుగానే బ్యాంక్ లాకర్లో జాగ్రత్తపరచుకోవాలని సూచించారు. కోడూరు మండల పరిధిలోని అన్ని దేవాలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, లేనియెడల వాచ్మెన్ తప్పనిసరిగా నియమిం చాలన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, భీమవరం
టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం:15/2025, **తేదీ: 20.03.2025.**

ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి మండలం, భీమవరం గ్రామ పంచాయితీ పరిధిలో ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు రేటు కాంట్రాక్టు ఏజెన్సీ ద్వారా ది.01.04.2025 నుండి ది.31.03.2026 వరకు అనగా ఒక సంవత్సర కాలము పని చేయుటకు వ్యక్తుల సేవలు వినియోగించుకొనుటకు సీల్డు టెండర్లు ఆహ్వానించటమైనది. ఆసక్తి గల వ్యక్తుల నుండి ది.24.03.2025 వ తేదీ మధ్యాహ్నం గం.03.00 ల లోపు గ్రామ పంచాయితీ కార్యదర్శి చే గానీ వారి అనుమతి పొందిన వారిచే గానీ టెండర్లు స్వీకరించబడి అదే రోజున మధ్యాహ్నం గం.03.00 లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.టెండరు దాఖలు చేయువారు ముందుగా దరఖాస్తు చేసుకొని ఈ కార్యాలయము నందు టెండరు షెడ్యూలు పొంది, నిర్ణీత ధరావతు సొమ్ము చెల్లించి, రశీదును టెండరు షెడ్యూలుకు జతపరచి టెండరు దాఖలు చేయవలెను. టెండరు షరతులు మరియు ఇతర వివరములు గ్రామ పంచాయితీ కార్యాలయ పని వేళలయందు పొందవచ్చును. ఏ విధమైన ముందస్తు నోటీసు లేకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు దిగువ సంతకందారు అధికారము కలిగియున్నారు.

షెడ్యూలు
(భీమవరం గ్రామ పంచాయితీ పరిధిలో 2025-26 వ సంవత్సరమునకు అనగా ది.01.04.2025 నుండి ది.31.03.2026 వరకు కాంట్రాక్టు ఏజెన్సీ పద్ధతిపై ఈ దిగువ తెల్పిన పనులకు వ్యక్తుల సేవల నిమిత్తం)

వ, నెం.	పని వివరము	వ్యక్తుల సంఖ్య	ధరావత్తు మొత్తము
1.	స్వీపర్లు	03 గురు వ్యక్తులు	రూ.5,000/-
2.	ఎలక్ట్రిషియన్	01 వ్యక్తులు	
3.	నీటి సరఫరా పనులు	01 వ్యక్తులు	

గమనిక:– గతములో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి జీతభత్యములు చెల్లింపబడును.టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణము చేతనైననూ టెండరు రద్దు చేయుటకు పంచాయితీ
కార్యదర్శి వారికి అధికారము కలదు.

సం//శ్రీమతి కారుపాటి మాధురి **సం// శ్రీ షేక్ చాందా సాహెబ్**
సర్పంచు **పంచాయతీ కార్యదర్శి**
గ్రామ పంచాయితీ భీమవరం గ్రామ పంచాయితీ, భీమవరం.

నోటీసు
మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No.1899/2022 in O.S.No.677/2022

బిట్వీన్:–
అన్నపరెడ్డి అనిల్‌కుమార్ రెడ్డి, తండ్రి: సత్యనారాయణ రెడ్డి, వయస్సు 52 సం.లు, డోర్ నెం.1-1337, టెంపుల్ స్ట్రీట్, మంగళగిరి, గుంటూరు జిల్లా
.... పిటిషనర్/ప్లెయింటిఫ్
మరియు
మద్ది కోటేశ్వరరావు మరియు 3 ఇతరులు
.......రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్
కంద్రేగుల తాతారావు (ఆర్2) తండ్రి: రామయ్య, వయసు 82 సం॥లు, డోర్ నెం.5-17-9, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ-520011

పై I.A.No.1899/2022 in O.S.No. 677/2022 లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తం పలుమార్లు శ్రీకోర్టువారి ద్వారా నోటీసులు పంపించినను అందుకొనక కావాలని కాలయాపన చేయు చున్నందున శ్రీకోర్టువారు మీకు నోటిసు అందు నిమిత్తం వార్తాపత్రిక ద్వారా పంపమని ఉత్తర్వులు ఇచ్చినారు. సదరు కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అందజేయడమైనది. సదరు పై తెల్పిన I.A.No.1899/2022 in O.S.No. 677/ 2022, ది. 16.04.2025వ తేదీన మీ హాజరుకు వాయిదా అయివున్నది. సదరు తేదీన ఉదయం 10.30ని.లకు మీరు స్వయముగా గానీ లేదా ప్లీడరు గారి ద్వారాగానీ సదరు కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారిఉత్తర్వులతో)

వాయిదా తేది: 16-04-2025
ఉదయం 10-30 ని॥లకు
మంగళగిరి,
ది.21-03-2025 **వాకా రామగోపాల్ గౌడ్,**
పిటిషనర్ తరుపున న్యాయవాది
మంగళగిరి. సెల్: 9848116475

గ్రామ పంచాయితీ కార్యాలయం- తలగడదీవి
నాగాయలంక మండలం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. నిల్/2025 **తేది: 21-03-2025**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, తలగడదీవి గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్దతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 25-03-2025 తేది ఉదయం గం. 11-00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్ పనులు నిర్వహణ మరియు కార్యాలయ పనుల నిర్వాహణ	ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ	-డిటో-	-డిటో-

నోట్: 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ సిహెచ్.సురేష్
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, తలగడదీవి

గ్రామ పంచాయితీ కార్యాలయము, వత్సవాయి
టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం:15/2025, **తేదీ: 20.03.2025.**

ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామ పంచాయితీ పరిధిలో ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు రేటు కాంట్రాక్టు ఏజెన్సీ ద్వారా ది.01.04.2025 నుండి ది.31.03.2026 వరకు అనగా ఒక సంవత్సర కాలము పని చేయుటకు వ్యక్తుల సేవలు వినియోగించుకొనుటకు సీల్డు టెండర్లు ఆహ్వానించటమైనది. ఆసక్తి గల వ్యక్తుల నుండి ది.24.03.2025 వ తేదీ మధ్యాహ్నం గం.03.00 ల లోపు గ్రామ పంచాయితీ కార్యదర్శి చే గానీ వారి అనుమతి పొందిన వారిచే గానీ టెండర్లు స్వీకరించబడి అదే రోజున మధ్యాహ్నం గం.03.00 లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.టెండరు దాఖలు చేయువారు ముందుగా దరఖాస్తు చేసుకొని ఈ కార్యాలయము నందు టెండరు షెడ్యూలు పొంది, నిర్ణీత ధరావతు సొమ్ము చెల్లించి, రశీదును టెండరు షెడ్యూలుకు జతపరచి టెండరు దాఖలు చేయవలెను. టెండరు షరతులు మరియు ఇతర వివరములు గ్రామ పంచాయితీ కార్యాలయ పని వేళలయందు పొందవచ్చును. ఏ విధమైన ముందస్తు నోటీసు లేకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు దిగువ సంతకందారు అధికారము కలిగియున్నారు.

షెడ్యూలు
(వత్సవాయి గ్రామ పంచాయితీ పరిధిలో 2025-26 వ సంవత్సరమునకు అనగా ది.01.04.2025 నుండి ది.31.03.2026 వరకు కాంట్రాక్టు ఏజెన్సీ పద్ధతిపై ఈ దిగువ తెల్పిన పనులకు వ్యక్తుల సేవల నిమిత్తం)

వ, నెం.	పని వివరము	వ్యక్తుల సంఖ్య	ధరావత్తు మొత్తము
1.	స్వీపర్లు	03 గురు వ్యక్తులు	రూ.5,000/-
2.	ఎలక్ట్రిషియన్	02 వ్యక్తులు	
3.	నీటి సరఫరా పనులు	02 వ్యక్తులు	

గమనిక:– గతములో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి జీతభత్యములు చెల్లింపబడును.టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణము చేతనైననూ టెండరు రద్దు చేయుటకు పంచాయితీ
కార్యదర్శి వారికి అధికారము కలదు.

సం//శ్రీమతి భూక్యా సీతమ్మ **సం// శ్రీ షేక్ చాందా సాహెబ్**
సర్పంచు **పంచాయతీ కార్యదర్శి**
గ్రామ పంచాయితీ వత్సవాయి గ్రామ పంచాయితీ, వత్సవాయి

మహారాజశ్రీ ఫ్యామిలీ కోర్టు, విజయవాడ
FCOP No.338/2024

బిట్వీన్:
మోర్లా శివశంకర రావు ...పిటీషనర్
మరియు
యార్లగడ్డ ప్రియాంక ...రెస్పాండెంట్
టు:
యార్లగడ్డ ప్రియాంక, భర్త మోర్లా శివశంకర రావు, తండ్రి: వై.రామ మోహనరావు, C/o. జోగి సర్వేస్వరరావు, కొత్తబొమ్మ సెంటర్, మాచవరం, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

పైన పేర్కొన్న FCOP No. 338/2024 ను మోర్లా శివశంకర రావు విడాకుల నిమిత్తమై తన భార్య అయిన యార్లగడ్డ ప్రియాంక పై కేసు దాఖలు చేయడమైనది. సదరు FCOP No..338/2024 రెస్పాండెంట్ అయిన యార్లగడ్డ ప్రియాంక హాజరు నిమిత్తమై ది.21-04-2025న ఉదయం 10-30 గం॥లకు ప్రత్యక్షంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై తమ ఆక్షేపణలను తెలియజేయవలసినది. లేనియెడల తమ పరోక్షమున కేసు తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వులతో

వాయిదా తేది:21-04-2025
ఉదయం:10-30 గం॥లకు

ఇట్లు
మోర్లా శివశంకర రావు,
పిటీషనర్,
విజయవాడ.

గ్రామ పంచాయితీ కార్యాలయం- మత్రిపాలెం
నాగాయలంక మండలం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. నిల్/2025 **తేది: 21-03-2025**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, మత్రిపాలెం గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్దతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 25-03-2025 తేది ఉదయం గం. 11-00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్ పనులు నిర్వహణ మరియు కార్యాలయ పనుల నిర్వాహణ	ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ	-డిటో-	-డిటో-

నోట్: 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ అల్లపర్తి నరేష్
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, మత్రిపాలెం

ఇళ్లు, ఇళ్ల స్థలాల సాధన కోసం

28న చలో కలెక్టరేట్

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్



ధర్నా జయప్రదం కోరుతూ ప్రదర్శన నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ: ఇల్లు లేని వారికి రెండు సెంట్లు ఇళ్ల ఇవ్వాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలని కోరుతూ ఈ నెల 28న సిపిఎం నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ పిలుపునిచ్చారు. స్థానిక గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం జరిగే ధర్నాలో పేద, మధ్యతరగతి ప్రజలందరూ పాల్గొని ఇళ్ల సాధన కోసం, పట్టాల రిజిస్ట్రేషన్ కోసం అర్జీలతో కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 8 నుంచి సిపిఎం నేతృత్వంలో బృందాలుగా ప్రజాచైతన్య యాత్ర కార్యక్రమాన్ని విజయవాడ నగరంలోని మూడు నియోజకవర్గాల్లో నిర్వహిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటున్నామని చెప్పారు. ఒకవైపున ఉండటానికి నిల్వ నీడలేక, భారమైన అద్దెలు చెల్లించలేక పేద, మధ్యతరగతికి చెందిన వేలాది కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతుంటే...మరొక వైపున సింగ్‌నగర్ వాంబేకాలనీ, జక్కంపూడి కాలనీ, కబేళా ప్రాంతాల్లో నిర్మించిన ఇళ్లను మధ్యలోనే నిలుపుదల చేసి, ఖాళీగా వదిలేయడం అత్యంత దారుణమని విమర్శించారు. వేలాది గృహాలు 17 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉండి, అసాంఘిక శక్తులకు నిలయాలుగా మారాయని ధ్వజమెత్తారు. సుమారు పది వేల మందికి ఇళ్లు ఇవ్వాల్సి ఉందన్నారు. వెంటనే వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. టిడ్కో లబ్ధిదారులు చెల్లించిన డిపాజిట్లు పూర్తి స్థాయిలో తిరిగి చెల్లించాలని, లేదా ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగరంలోని 16 కొండ ప్రాంతాలు, భ్రమరాంబపురం, హరనాథ్‌పురం, ఇందిరానగర్ తదితర వివిధ మైదాన ప్రాంతాల్లో ఉన్న రెవెన్యూ, ఇతర స్థలాల్లో నిర్మించుకున్న 40 వేల గృహాలకు పట్టాలు, రిజిస్ట్రేషన్ ఉచితంగా చేసి, బ్యాంక్ రుణాలు పొందే సదుపాయం కల్పించాలని కోరారు. తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎంపిగా గెలుపొందినా ఏ ఒక్కరికీ కూడా ఇంటి సదుపాయం కల్పించలేదని అన్నారు. గుణదల ఫ్లైఓవర్, సింగ్‌నగర్ రెండవ ఫ్లైఓవర్, మధురానగర్, వాంబేకాలనీ ఆర్‌యుబి తదితర వాటికి దశాబ్దాలు గడుస్తున్నా... మోక్షమే లేదని విమర్శించారు. వన్‌టౌన్ స్టేడియం, పాతబస్తీలోని రిటైనింగ్ వాల్స్ నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బుడమేరు వరద ముంపు సమస్యను గాలికొదిలేసిన ప్రభుత్వం పేపరు ప్రకటనలకే పరిమితం అయిందని అన్నారు. 57 ఎకరాల డిస్నీల్యాండ్, 25 ఎకరాల రైల్వే స్థలాన్ని, మరో 25 ఎకరాల చెత్త డంపింగ్ స్థలాలపై బడా కంపెనీలు, పెద్దల కన్ను పడిందని దుయ్యబట్టారు. ఈ స్థలాలను పేదల ఇళ్ల స్థలాలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పశ్చిమ, సెంట్రల్, తూర్పు సిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, బి రమణారావు, పి కృష్ణ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి

28న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ రాణిగారితోట 17వ డివిజన్‌లో ప్రచార పాదయాత్ర కార్యక్రమం సిపిఎం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ ఇళ్లు, ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషన్లు, టిడ్కో ఇళ్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాణిగారితోట, కృష్ణలంక, ప్రాంతాల్లోని వారికి గత ప్రభుత్వ కాలంలో వివాదంలో ఉన్న భూముల్లో ఇళ్ల స్థలాలు ఇస్తే ...హైకోర్టు వాటిని రద్దు చేసిందన్నారు. వారికి ఇళ్ల స్థలాలు, నగరంలోనే కేటాయించాల్సి ఉందన్నారు. పోరాటాల ద్వారానే పట్టాలు, రిజిస్ట్రేషన్లు, ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు నగర కార్యదర్శి పి కృష్ణ, నగర కార్యదర్శివర్గ సభ్యులు తమ్మిన చంద్రశేఖర్, నగర నాయకులు వరప్రసాద్, నాగేశ్వరరావు, వై కృష్ణ, కోటిరెడ్డి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కట్టు కాల్వకు మార్కింగ్

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-మైలవరం: కబ్జా కోరల్లో కట్టు కాలువలు శీర్షికన ఈ నెల 20వ తేదీన ప్రజాశక్తిలో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి



స్పందించిన మైలవరం తాసిల్దార్, సిబ్బందితో రోవర్ సాయంతో గుర్రం చెరువు కట్ట వద్ద ఆక్రమణకు గురైన కట్టు కాలువను కొలతలు వేసి మార్కింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అబ్దుల్ దరియా మాట్లాడుతూ కట్టు కాలువను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆక్రమించిన వారికి నోటీసులు ఇస్తామన్నారు. 15 రోజుల్లో సమాధానం చెప్పాలని లేని పక్షంలో తామే అక్రమ నిర్మాణాలను పడగొడతామన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం చిన్న హరిజనవాడకు చెందిన వంగూరు కోటయ్య గురువారం మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మట్టి ఖర్చులు నిమిత్తం కోటయ్య కుటుంబానికి రూ.5 వేలను అందజేశారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మైలవరం: మండలంలోని వెల్వడం లక్కిరెడ్డి పాపులమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987 నుండి 1992 వరకు ఆరు



నుండి పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల సంఘం సహకారంతో గురువారం వెల్వడం మెయిన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అయ్యలూరి రాజారెడ్డి, లక్కిరెడ్డి చిన్న పుల్లారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం నాయకులు గూడూరు నాగిరెడ్డి, గ్రామ పెద్దలు లక్కిరెడ్డి చిన్న పుల్లారెడ్డి, నిర్మల నరసింహారెడ్డి, తోట తిరుపతిరావు, కుడుముల అనిమిరెడ్డి పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా గురువారం పోషణ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యత, పోషకాహార లోపం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ఎలా అలవర్చుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇ ల్లా రవి, ఆశీర్వాద స్మార్ట్ ఇండియా ప్రతినిధి శ్రవణ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ సీత పాల్గొన్నారు.

23న ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ విజయవాడ సహకారంతో జెఆర్‌సి విద్యాసంస్థల సౌజన్యంతో ఈ నెల 23వ తేదీన జగ్గయ్యపేట పట్టణంలో జెఆర్‌సి కాలేజ్‌లో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరంకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, జిల్లా గౌరవధ్యక్షులు పేరూరి నరసింహారావు, జిల్లా అధ్యక్షులు యన్నకుల రాంబాబు, సెక్రటరీ పెనుగొండ రామకృష్ణ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో వంద రోజుల చలివేంద్రం కార్యక్రమంలో భాగంగా గురువారం పల్నాడు జిల్లా అమరావతి చెందిన వంగేటి లీలావతి జ్ఞాపకారం వారి కుమారులు శివప్రసాద్ రావు బ్రదర్స్ సహకారముతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తాడేపల్లి సోమేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, జిల్లా గౌరవ సలహాదారులు పేరూరి నరసింహరావు, వాసవి సేవా సమితి జిల్లా ప్రెసిడెంట్ యాన్నాకుల రాంబాబు, సెక్రెటరీ పెనుగొండ రామకృష్ణ పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుజనాచౌదరి

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి కోరారు. తాడిగడపలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం విఎంసి, అనుబంధ శాఖల అధికారులు, కార్పొరేటర్లతో నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. పశ్చిమలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించి మరింత అభివృద్ధి జరగాలన్నది తన లక్ష్యమన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే పశ్చిమాభివద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన్ల మరమ్మతులు, నూతన పైపులైన్ల నిర్మాణం, బోర్లు ఏర్పాటు చేయాలన్నారు, తాగునీటిలో కలుషిత నీరు కలవకుండా పక్కాగా చర్యలు చేపట్టాలన్నారు. వార్డు సచివాలయాల వ్యవస్థపై ప్రత్యేక దష్టి పెట్టాలని క్షేత్రస్థాయి నుంచి సిబ్బంది సమాచారాన్ని సేకరించాలన్నారు. పాతబస్తీలోని ట్రాఫిక్ సమస్యకు మూలమైన ఆక్రమణలు తొలగించే ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో తీసుకున్న అంశాలపై సత్వర పరిష్కారానికి కృషి చేసి వారం రోజుల్లో సమగ్ర నివేదికను అందజేయాలని ఆయా శాఖల అధికారులను సుజనా చౌదరి సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, సిటీ ప్లానర్ ప్రసాద్, డీసీపీ చంద్రబోస్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు మురళి గౌడ్, రిజ్వానా, టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంఎస్ భేగ్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, కార్పొరేటర్లు బుల్లా విజయ్, గుడివాడ నరేంద్ర రాఘవ, మైలవరపు దుర్గారావు, మరుపిళ్ల రాజేష్, మహాదేవు అప్పాజీరావు, అత్తలూరి ఆదిలక్ష్మి పెదబాబు, హర్షద్, ఉమ్మడి వెంకటేశ్వరరావు, మైలవరపు మాధురి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-వన్‌టౌన్

స్థానిక పంజా సెంటర్‌లో వైసిపి నాయకులు గోరు సలీం ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో ముస్లిం సోదరులు, వైసిపి నాయకులతో కలిసి మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం పంజా సెంటర్ లోని హలీం స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పోతిన మహేష్, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్, కార్పొరేటర్లు మండెపూడి ఛటర్జీ, షేక్ ఇర్ఫాన్, జిల్లా మైనారిటీ పార్టీ అధ్యక్షులు షేక్ మస్తాన్, నియోజకవర్గ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు ఎండీ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. విజయవాడ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నగర ఆఫీస్ బేరర్ల సమావేశం గురువారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో నగర అధ్యక్షులు పసుపులేటి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పల్లా సూర్యారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ కన్స్ట్రక్షన్ రంగంలో వసూలు చేస్తున్న ఒక శాతం సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని, ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి ద్వారా సంక్షేమ పథకాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ములి సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సోనా రాజు, నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి సిహెచ్.వి.రమణ, సహాయ కార్యదర్శులు చీరల రామస్వామి, ఆర్.ప్రభుదాసు, ఎస్.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

24న చలో పార్లమెంటును జయప్రదం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-విజయవాడ: ఆటో, లారీ, టాక్సీ, బస్సు ఇతర రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు కోరుతూ ఈ నెల 24న జరిగే చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు స్థానిక రాణిగారితోటలో కరపత్రాలు ఆవిష్కరణ, ప్రచార కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019 మోటార్ వాహనాల చట్టానికి చేసిన సవరణలు కార్మికులకు మరింత ప్రమాదాన్ని తెచ్చిపెట్టేయన్నారు. ఊబర్, ఒలా, రాపిడో లాంటి కార్పొరేట్ సంస్థలకు రవాణా రంగాన్ని అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాలు చట్టంలో అగ్రిగ్రేటర్ అనే కొత్త సెక్షన్ 93ను చేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, జిల్లా ఆటో యూనియన్ నాయకులు ఉదయ్ కుమార్, వినోద్, ప్రభాకర్, మరియదాసు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** ఈ నెల 24న చలో పార్లమెంట్



కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ నందిగామ నాయకులు కటారపు గోపాల్ పిలుపునిచ్చారు. సిఐటియు ఆద్వర్యంలో గురువారం నందిగామలో పలు ఆటో స్టాండ్‌ల వద్ద ఆటో కార్మికులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవపురం గొల్లమూడి ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు బాబు, పుల్లయ్య, నాగరాజు, జానీ, కిషోర్, రవి, గోపి, వెలిసే రావు, బుల్లబ్బాయి పాల్గొన్నారు.



ఒకటో నెంబర్ పంట కాలవలో మొదటి నుండి పనులు నిర్వహిస్తున్న ఉపాధి కూలీలు



ఒకటో నెంబర్ పంట కాలవలో మరోవైపు నుండి ప్రోక్లైన్ ద్వారా పనులు నిర్వహిస్తున్న దశ్యం.

ఒకే పని... ఇద్దరు నిర్వహణ

• ఇద్దరికీ బిల్లులు చెల్లిస్తారా...? • అధికారుల సమన్వయ లోపం

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమలో పంట కాలవల మరమ్మతుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులు అధికారుల సమన్వయ లోపంతో గందరగోళానికి గురిచేస్తుంది. అవనిగడ్డ మండలంలో టెండర్ ద్వారా పంట కాలవల పనులు చేస్తుండగా అదే కాలువలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు నిర్వహిస్తున్నారు. గత వారం రోజులుగా కాలువ చివరి నుండి టెండర్ తగ్గించుకున్న కాంట్రాక్టర్ ప్రోక్లైన్ ద్వారా పనులు చేస్తుండగా గత నాలుగు రోజుల నుండి కాలువ మొదటి నుండి ఉపాధి హామీ పథకం కూలీలు పనిచేస్తున్నారు. ఒకే పని రెండు విధాలుగా చేయడంతో పాటు వాటికి రెండు బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది చూసి ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సేకరించిన వివరాల మేరకు దివిసీమలో పంట కాలువల పూడికతీత పనులకు రూ 39.90 లక్షలతో 16 కాలువల పూడిక తీత పనులకు విజయవాడకు చెందిన కాంట్రాక్టర్ పండ్లు దక్కించుకున్నారు. దీనికి సంబంధించి నాగాయలంక ప్రధాన పంట కాలువ నుండి ఒకటో నెంబర్ పంట కాలువ గా ఉన్న అశ్వరావు పాలెం నుండి మందపాకల వెండి ఒకటో నెంబర్ పంట కాలువ కూడా ఈ టెండర్ లో భాగమే. అయితే పూడికతీత పనులను టెండర్ ద్వారా దక్కించుకున్న కాంట్రాక్టర్ గత ఆరు రోజులుగా కాల్వ చివరి నుండి ప్రోక్లైన్ ద్వారా పనులు చేసుకుంటూ వస్తుండగా ఇదే కాలువలో ఉపాధి హామీ కూలీలు గత నాలుగు రోజుల నుండి పనులు చేస్తున్నారు. రోజుకి 50 నుండి 60 మంది వరకు కూలీలు పనులు చేస్తుండగా ఇప్పటికే రూ 80,000 రూపాయలకు పైగా ఉపాధ్యాయ కూలీలు పనులు చేశారు. ఒకే కాలువలో పనులకు ఇరువురికి బిల్లు చెల్లించే పరిస్థితి ఏర్పడడం అధికారుల సమన్వయ లోపం ఏ విధంగా ఉందో తెలుసుకోవచ్చు. రాష్ట్ర డిజిస్టర్ మిటిగేషన్ పనుల నుండి పంట కాలువల పూడికతీతకు నిధులు మంజూరు చేశారు. అధికారులను ఈ విషయంపై వివరణ కోరగా ఎవరికి వారే పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. నియోజకవర్గంలో మండల స్థాయి అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో ఇది చూస్తే తెలుస్తుంది. మరోవైపు వ్యవసాయ శాఖ అధికారులు ఆ శాఖకు సంబంధించి రైతులకు ఏ విధమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోగా ప్రభుత్వ పథకాలను సైతం రైతులకు తెలియజేయని పరిస్థితి నియోజకవర్గంలో ఉంది. బయో మందులు నియోజక వర్గంలో విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నప్పటికీ ఎరువులు పురుగుమందుల షాపులపై కన్నెత్తి చూసిన పాపాన కూడా లేదు.

వంటకాలలో విషయమై ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వరరావును వివరణ కోరగా ఉపాధి హామీ పథకం వారు చేస్తున్నట్లు తన దష్టికి రాలేదని, ఇప్పుడే పనులు నిలిపివేస్తానని అన్నారు. ఉపాధి హామీ పథకం ఏపీవో రవికుమార్ మాత్రం ఇరిగేషన్ అధికారుల ఆదేశాలతోనే ఈ పనులు నిర్వహిస్తున్నామని చెప్పడం విశేషం. అందువల్ల వివిధ శాఖల్లో జరుగుతున్న అవినీతి అధికారుల సమన్వయ లోపం పై నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ దష్టిసారించి ఏ విధమైన తప్పులు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



సంక్షేమం, అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలలో జరిగే సంక్షేమ, అభివృద్ధి పనుల అమలు పర్యవేక్షణకు, పరిపాలన పటిష్టపరుచుటకు, ఏమైనా సవాళ్లు ఎదురైతే సకాలంలో పరిష్కరించి అమలు చేయుటకు, అంతర శాఖల సమావేశం సమన్వయం కోసం సీనియర్ ఐఏఎస్ అధికారులను జిల్లా ఇన్చార్జ్ అధికారులుగా ఇటీవల నియమించింది. ఇందులో భాగంగా జిల్లా ఇన్చార్జి అధికారిగా నియమించబడిన డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ గురువారం నగరంలోని కలెక్టరేట్కు రాగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి మొక్కలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ అధికారి జిల్లాలో అమలవుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ధాన్యం కొనుగోలు, వేసవి వడగాలుల దష్ట్యా తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యలు, అంటువ్యాధుల నివారణ, స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, పి -4 సర్వే, ఉచిత ఇసుక పాలసీ, ఉపాధి హామీ పనులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం, 10 వ తరగతి పరీక్షల నిర్వహణ, ఓడరేవు, ఫిషింగ్ యార్డు నిర్మాణం, సూర్య ఘర్, భూముల రీ సర్వే తదితర అభివద్ధి సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

26 లోగా ధృవీకరణ పత్రం పొందాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ఉద్యోగులందరూ ఈనెల 26వ తేదీలోగా కర్మయోగి భారత్ ఆన్లైన్ శిక్షణ పూర్తి చేసుకుని ధృవీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో కర్మయోగి భారత్ శిక్షణ కార్యక్రమంపై వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిఎఫ్ఎంఎస్ గుర్తింపు సంఖ్య కలిగిన ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ఆన్లైన్ ద్వారావారి సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో కర్మయోగి భారత్ ధ్రువీకరణ పత్రం పొందాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. మొదట్లో సీనియర్ అధికారులు మాత్రమే కర్మయోగి శిక్షణ పొందారని, తాను కూడా ఇదివరకే శిక్షణ పొందానని, ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన సేవలందించేందుకు ఉద్యోగులందరూ శిక్షణ పొందాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ విషయమై ప్రతి జిల్లా అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించి వారి పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరి చేత ఈనెల 26వ తేదీలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, రాష్ట్ర ప్లానింగ్ సొసైటీ సీనియర్ సలహాదారు వెంకటేశ్వర స్వామి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి బీమా పాలసీలు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు పంచాయతీ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రాచూరి ఫౌండేషన్ వితరణతో బీమా పాలసీలను చేయించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్, రాచూరి ఫౌండేషన్ అధినేత రాచూరి చిరంజీవి మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పనిచేసే సిబ్బంది కోసం తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య భద్రత కోసం 70 పైగా భీమా పాలసీలను ఏర్పాటు చేశామన్నారు.



అపరాల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని బొడ్డపాడులో అపరాల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్, రాష్ట్ర పంచాయతీ చాంబర్ కార్యదర్శి మూడే శివశంకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరాలు పండించిన రైతుకి బయట మార్కెట్లో గిట్టుబాటు ధర లేనందువలన ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధర కల్పించడానికి క్వింటాలు మినుములు రూ.7,400, పెసలు రూ. 8,682 నిర్ణయించిందన్నారు. తోట్లవల్లూరు మండల పరిధిలో ఉన్నటువంటి రైతులు, బొడ్డపాడు గ్రామ ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాన్ని వినియోగించు కోవాలని తెలిపారు. డిసిఎంసి సెంటర్ ఇంచార్జ్ నాగార్జున, ఉప సర్పంచ్ కే.శివ శంకర్, గ్రామపంచాయతీ సభ్యులు శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, పాలకేంద్రం అధ్యక్షులు వసంత్ కుమార్, వెంకటేశ్వరావు, గ్రామ వ్యవ సాయ శాఖ అసిస్టెంట్ యశ్వంత్కుమార్ పాల్గొన్నారు.

యర్రంశెట్టి మాధవరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-మోపిదేవి : సీనియర్ కమ్యూనిస్టు నాయకులు యర్రంశెట్టి మాధవరావు అంతిమయాత్రలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై. నరసింహారావు, సభ్యులు శీలం నారాయణరావు, కౌలు రైతుల సంఘం నాయకులు వాకా రామచంద్రరావు తదితర సీనియర్ నేతలు పాల్గొన్నారు. మోపిదేవి మండలం మెరకనపల్లిలో గురువారం సిపిఎం శ్రేణులు మాధవరావు పార్థివ దేహంపై ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు. మాధవరావుతో కలిసి పని చేసిన పెద్ద తరం నాయకులు సుదూర ప్రాంతాల నుంచి సైతం అంతిమయాత్రకు తరలివచ్చారు. మేరకనపల్లి వీధులు ఎర్రజెండాలతో రెపరెపలాడగా పెద్ద సంఖ్యలో ప్రజలు అంతిమయాత్రలో పాల్గొని మాధవరావుకు ఘనంగా వీడ్కోలు పలికారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు, చల్లపల్లి సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరిముల్లా, నంద్యాల ప్రభు, మోపిదేవి మండలం సిపిఎం కమిటీ సభ్యులు సిరివెళ్ల రాజశేఖర్, మరిదు సురేష్ బాబు, బెజవాడ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న వై.నరసింహారావు, తదితరులు



పాడే మోస్తున్న నేతలు

సహకార సంఘాల అభివృద్ధిపై సమావేశం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక ది గుడివాడ కో- ఆపరేటివ్ అర్బన్ బాంక్లో అంతర్జాతీయ సహకార 2025 సంవత్సరపు సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా జిల్లా సహకార సంఘాల అధికారి చంద్రశేఖరరెడ్డి పాల్గొని మాట్లాడారు. సహకార సంఘాల అభివృద్ధి, సంఘాల బలోపేతం, తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జిల్లా సహకార సంఘాల ఆడిట్ అధికారి పిఆర్వి రమణారెడ్డి, గుడివాడ విభాగ సహకార అధికారి వి.వి ఫణికుమార్, బ్యాంక్ అఫిషియల్ పి-ఐ-సి సిహెచ్ రవికుమార్, బ్యాంక్ సిఇఓ టిఎస్ఎస్ఆర్ చౌదరి, ఇతర సహకార సంఘాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గన్నవరం బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గారపాటి రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం బార్ అసోసియేషన్ హాల్లో ఎన్నిక జరిగింది. ఎన్నికల నిర్వహణ అధికారిగా జి ఎస్ ఆర్ మూర్తి వ్యవహరించారు. కమిటీ ఉపాధ్య క్షులుగా ఎల్. వేణుబాబు, జనరల్ సెక్రటరీగా ఆర్. ప్రకాష్రావు, కోశాధికారిగా ఆర్. విమల్కుమార్, జాయింట్ సెక్రటరీగా వి.వి.ఎల్.ఎన్. మూర్తి, రిప్రజెంటివ్ గా ఎల్.భాగీరథి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా జీ.సీతారామయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి మూర్తి తెలిపారు. నూతన కమిటీని సీనియర్ న్యాయవాదులు కె.వి.రమణ, అనుమోలు వెంకటేశ్వరరావు, జె.వెంకట్రావు, వై.ఆర్. శారద, ఎస్.టి.జి నీరజ, సోమేశ్వరరావు, నల్లమోతు రమేష్, జి.ఎస్.ఆర్ మూర్తి, పి శ్రీనివాసరావు, చంద్రశేఖర్ రెడ్డి, పలువురు అభినందనలు తెలిపారు.



నూతన కమిటీని అభినందిస్తున్న న్యాయవాదులు

చెత్త డబ్బాలు పంపిణీ

ప్రజాశక్తి-నాగాయలంక :గ్రామ పంచాయతీ పరిధిలో తడి చెత్త పొడి చెత్త వేరుచేసి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చుటకు గ్రామపంచాయతీ పరిధిలోని సుమారు 1200 కుటుంబాలకు రెండు డస్ట్ బిన్నులు చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కైతాపల్లి అంకాలు, వార్డు సభ్యులు ఉప్పల అచ్చుత రామయ్య, పోతర్లంక ఏడుకొండలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



చలసాని ఆధ్వర్యాన చలివేంద్రం, అన్న సంతర్పణ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ

ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు చలసాని శ్రీనివాస్ తన కుమార్తె శిరీష్మ జ్ఞాపకార్థం గురువారం విజయవాడ రాఘవయ్య పార్క్ సమీపంలో చలివేంద్రాన్ని, అన్నదాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వీటిని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ప్రారంభించారు. అలాగే కొత్త కూలింగ్ మిషన్‌ను, ఉచిత వైద్య శిబిరాన్ని ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యు.రఘురాం పాల్గొన్నారు. 24 గంటలూ అందుబాటులో ఉండేలా చలివేంద్రంలో మినరల్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వారానికి ఒక రోజు అన్న ప్రసాదం పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో చలసాని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ రామశేషయ్య, ప్రముఖ సామాజిక విశ్లేషకులు తుంగ లక్ష్మీనారాయణ, ఎస్.చైతన్య, ఎన్.నారాయణ, ఎపిఎన్‌జిఒ సంఘ నాయకులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, విద్యాసాగర్, శ్రీనివాస్

వినగడప వద్ద కట్టలేరుపై వంతెన నిర్మించండి

మంత్రులకు ఎంఎల్‌సి లక్ష్మణరావు వినతి

ప్రజాశక్తి-గంపలగూడెం : ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మండలం వినగడప గ్రామం వద్ద కట్టలేరు వాగుపై ఉన్న వంతెన 2018లో వచ్చిన వరదలకు కొట్టుకుపోయిందున దాని స్థానంలో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి, రవాణా శాఖ మంత్రి ఎం రాంప్రసాద్ రెడ్డికి పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు వినతిపత్రం సమర్పించారు. శాసన మండలి ఆవరణలో ఈ మేరకు ఎంఎల్‌సి లక్ష్మణరావు వినతిపత్రాలు సమర్పించారు. వంతెన లేకపోవడం వల్ల 20 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రులకు వివరించారు. గత ప్రభుత్వం వంతెన నిర్మాణానికి హామీ ఇచ్చినప్పటికీ నిర్మాణం జరగలేదన్నారు.



క్వారీ కార్మికులకు భద్రత కల్పించాలి : సిఐటియు


కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-కంచికచర్ల

పరిటాల పరిధిలో రాతి క్వారీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస భద్రత రక్షణ చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాతి క్వారీల్లో పనిచేసే వలస కార్మికుల నివాస ప్రాంతాల్లో సిఐటియు నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పరిటాల, దొనబండ క్వారీలో, క్రషరులో తరుచు జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేశారు. చత్తీస్‌గడ్, ఒడిశా, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఈ ప్రాంతంలో కార్మికులు పనిచేయటం జరుగుతుందని, వారికి కనీస సౌకర్యాలు, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు రేషన్ కార్డు, ఇళ్ల స్థలాలు ఎలాంటి సదుపాయాలు ఏమీ కూడా అమలు కావడం లేదన్నారు. క్వారీలో పనిచేస్తున్న వలస కార్మికులకు రోజువారీ వేతనం 1500 రూపాయలు ఇవ్వాలని, వలస కార్మికుల చట్టం అమలు చేయాలని, క్వారీలో పని చేస్తున్న కార్మికులకి రక్షణ కల్పించాలని, ప్రభుత్వం లేబర్ డిపార్ట్ మెంట్ నుంచి వలస కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-మైలవరం: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని గణపవరం గ్రామం వద్ద గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జి కొండూరు మండలానికి చెందిన వాకా వెంకటేశ్వరరావు, భార్య కోటేశ్వరమ్మతో కలిసి ద్విచక్ర వాహనంపై ఆగిరిపల్లి వెళ్లారు. తిరిగి వస్తుండగా గణపవరం శివారులో ఆగిరిపల్లి వైపు వెళుతున్న టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో కోటేశ్వరమ్మ (57) అక్కడికక్కడే మృతిచెందింది. వెంకటేశ్వరరావుకు స్వల్ప గాయాలయ్యాయి. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి-గంపలగూడెం: ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని గంపలగూడెం ఎస్సై ఎస్.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం సాయంత్రం తోటమూల విగ్రహాల సెంటర్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ కు ఇబ్బందిగా ఉన్న వివిధ రకాల తోపుడుబండ్లను, ఆటోలను, క్రమబద్ధీకరించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరిస్తే ప్రాణాలను కాపాడుకోవడం సులభతరమని తెలియజేస్తున్న బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేఎస్ఐ రమేష్ బాబు, సిబ్బంది శివకృష్ణ, శ్రీనివాస్, కార్తీక్, శ్రీధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

50 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది ఎ.కొండూరు మండలంలోని గొల్లమందల తండా లో కాపు సారా తయారీ కేంద్రాలపై దాడులు వేసి దాడులు నిర్వహించి రెండు లీటర్ల సారా స్వాధీనం చేసుకుని 50 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. భూక్యా పటియాపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చినట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

స్కూల్ సమీపంలో మద్యం వద్దని ఆందోళన

ప్రజాశక్తి-విస్సన్నపేట: ఎ.కొండూరు రోడ్డులోని సిద్ధార్థ స్కూల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న విఎల్‌టి మద్యం దుకాణం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు మాట్లాడుతూ శ్రీ సిద్ధార్థ కాలేజీలో సుమారు ఆరు వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాప్ పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలుకు బదులు మద్యం షాపుల అభివృద్ధి అమలు చాలా త్వరగా చేస్తుందని విమర్శించారు. పాఠశాలలు, కళాశాలలకు సమీపంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తే యువత పెడదోవ పట్టే ప్రమాదం ఉందన్నారు. మద్యం షాపును తొలగించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గద్దల రామకృష్ణ, షేక్ బాజీ, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు వినుకొండ రంగరాణి పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తిరువూరు: వాసవి క్లబ్ ఆధ్వర్యంలో తిరువూరు జంట సినిమా థియేటర్ల సెంటర్‌లో మంచినీటి చలివేంద్రా న్ని వాసవీ క్లబ్ జిల్లా మహిళా నేత చిత్తలూరి లక్ష్మి గురువారం ప్రారంభించారు. వేసవిలో దాహార్తిని తీర్చేందుకు వాసవీ క్లబ్ తిరువూరు పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ నేతలు పాల్గొన్నారు.



డాక్టర్ రామకృష్ణ మృతికి సంతాపం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బళ్ల రామకృష్ణ మతి షెడ్యూల్డ్ కులాలకు తీరనిలోటని సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఎస్‌సిల సంక్షేమానికి ఆయన జీవితాంతం కషి చేశారని కొనియాడారు. రామకృష్ణ మృతికి టి.వెంకటేష్, యుఎ.నేతాజీ, మత్తే కోటేశ్వరరావు, కోట ప్రభాకర్ తదితరులు సంతాపం తెలిపారు.



నోటి ఆరోగ్య వారోత్సవాలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: నిమ్రా దంతవైద్య కళాశాల ఆధ్వర్యంలో నోటి ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా గురువారం దంత వైద్య కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిపై ఇబ్రహీంపట్నం సర్కిల్ వద్ద ఇబ్రహీంపట్నం సీఐ శ్రీ చంద్ర శేఖర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సమాజంలో దంత సమస్యలు అంతకంతకు పెరుగుతున్నాయని వాటికి చికిత్స అత్యంత ఖరీదైన వ్యవహారంగా ఉన్నదని పేర్కొన్నారు. నిమ్రా దంత వైద్య కళాశాల తక్కువ రేట్లకి రోగులకు దంత వైద్యం అందించడమే కాకుండా ప్రజలలో వ్యాధి నివారణ పట్ల అవగాహన కల్పించడానికి ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫర్వీన్ తాను కూడా నిమ్రా వైద్య కళాశాల పూర్వ విద్యార్థిని అని, దంత వైద్య కళాశాల విద్యార్థులు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని అభినందించారు. ర్యాలీలో దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాహిత్య రెడ్డి, పరిపాలన అధికారి అప్జల్, ప్రజారోగ్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సురేష్, ఓరల్ పెథాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రామానంద్, అధ్యాపక బందం పాల్గొన్నారు.

43 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : మద్యం సేవించి వాహనాలు నడిపిన 43 మందికి న్యాయస్థానం జరిమానా విధించింది. 5వ ట్రాఫిక్ పోలీసులు 15 కేసులు, 2వ ట్రాఫిక్ పోలీసులు 23 కేసులు, 4వ ట్రాఫిక్ పోలీసులు 5 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన చోదకులను గురువారం విజయవాడలోని ఆరో అడిషనల్ జ్యుడిషియల్ మెట్రో పాలిటన్ కోర్ట్, ఎనిమిదివ అడిషనల్ జ్యుడిషల్ మెట్రో పాలిటన్ కోర్ట్‌లో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 43 మందిలో 10 మందికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున, మిగిలిన 33 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.

సామ్‌సంగ్ ఎఐ టివిలపై ఆఫర్లు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ ఉగాది సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు సంస్థ ఇంఛార్జి కె .ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాదిని వేడుక జరుపుకోవడానికి తమ ప్రత్యేకమైన ఫెస్టివ్ క్యాంపెయిన్‌ను ప్రీమియం ఎఐ పెద్ద స్క్రీన్ టీవీలపై ప్రారంభించిందని తెలిపారు. ఈ టీవీల్లో నియో క్యూఎల్ఈడీ 8కె, నియో క్యూఎల్ఈడీ 4కె, క్యూఎల్ఈడీ. క్రిస్టల్ 4కె యుహెచ్డి టీవీ మోడళ్లు ఉన్నాయని తెలిపారు. మార్చి 31 వరకు జరిగే ఈ ప్రచారం వినియోగదారులకు వారి గృహ వినోద అనుభవాన్ని ఆధునీకరించటానికి సాటిలేని ఆఫర్‌లను అందిస్తుందని తెలిపారు.



22, 23 తేదీల్లో తిరుమల ఉదయస్తమాన సేవలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ఈ నెల 22 ,23 తేదీల్లో బందర్ రోడ్డు బృందావన్ కాలనీలోని ఏ కన్వెన్షన్ సెంటర్లో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్ ఆధ్వర్యంలో తిరుమల వేంకటేశ్వర ఉదయస్థమాన సేవలు మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు గుడిపాటి కిషోర్ తెలిపారు. ఈ. సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా శ్రీవారి ఉదయాస్తమాన సేవలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. 22న శనివారం ఉదయం ఆరు గంటల నుండి సుప్రభాత సేవ కొలువు, తోమాల సేవ సహస్ర నామార్చన నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం పసుపు కొట్టడం, అష్టోత్తర శతకలశాభిషేకం, సాయంత్రం శ్రీవారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాత్రి 9 గంటల ఏకాంత సేవతో తొలిరోజు కార్యక్రమాలు ముగుస్తాయన్నారు. 23వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ కొలువు దోమల సేవ సహస్రనామార్చన నిర్వహిస్తామని, 10 గంటలకు తిరుప్పావడ సేవ ఉంటుందన్నారు. అనంతరం శ్రీవారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు శ్రీవారి పుష్ప యాగం సందర్భంగా వివిధ రకాల పుష్పాలతో శోభాయాత్ర నిర్వహిస్తామని, సాయంత్రం 6 గంటలకు పుష్ప యాగం, రాత్రి 9 గంటలకు ఏకాంత సేవతో కార్యక్రమాలు ముగుస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు కాసుల బ్రహ్మం, సంపత్, వనమా గణేష్, చారుగుండ్ల రమేష్, నంబూరు జీవన్, నూలు కృష్ణారావు, తొండెపు ఉదయ్, గుర్రం రంజిత్, కొల్లిపర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బందరులో సిఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : భారత దేశంలో అత్యున్నత ప్రమాణాలు గల భద్రతను అందిస్తున్న పారామిలటరీ దళం అయినటువంటి కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సిఐఎస్ఎఫ్) సైకిల్ ర్యాలీ గురువారం సాయంత్రం జిల్లా కేంద్రం మచిలీపట్నంకు చేరుకుంది. సైకిల్ ర్యాలీ టీమ్ కు జిల్లా అడిషనల్ ఎస్పీ సి.సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బ్యాండ్ మేళంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ వెలుపల అభినందన సభ ఏర్పాటు చేసి టీమ్ ను ప్రత్యేకంగా అభినందించారు.భారత దేశంలో ప్రభుత్వ ప్రైవేట్ పారిశ్రామిక భద్రతా దష్ట్యా 1969 మార్చ్ 10న కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సిఐఎస్ఎఫ్)ను కేంద్ర ప్రభుత్వము ఏర్పాటు చేసింది. 1969 నుండి సుమారు 2 లక్షల పైగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది, దేశం నలుమూలలా అంతర్గత పరిరక్షణలో ప్రముఖపాత్ర వహిస్తూ, దేశం మొత్తంలో 25 రాష్ట్రాలలో, 358 పైగా యూనిట్లలో అనునిత్యం కోట్ల మంది ప్రజల సురక్షిత ప్రయాణాలకు, లక్షల కోట్ల ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను కాపాడుతూ, దేశ శాంతిభద్రతలలో ముఖ్యపాత్ర వహిస్తూ ఈనెల పదో తేదీకి తన 55 సుదీర్ఘ వసంతాలు పూర్తి చేసుకుని, 56వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా "సురక్షిత తీరం సమద్ధి భారత్ " పేరుతో దేశంలో 6వేల కిలోమీటర్లకు పైగా సైకిల్ ర్యాలీను నిర్వహించాలని భావించి ఈ నెల



7న పశ్చిమ బెంగాల్ నుంచి తమిళనాడులోని కన్యాకుమారి వరకు సముద్రతీర ప్రాంతం గుండా 60 మంది సభ్యులతో సైకిల్ ర్యాలీను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్లు హ్రిషబ్, ప్రభాకర్, అసిస్టెంట్ కమాండెంట్లు జి శ్రీనివాస్, శిఖర్ లోహియా, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఈశ్రమ్ పోర్టల్‌లో నమోదు చేస్తున్న దృశ్యం

ముగిసిన ఈశ్రమ్ పోర్టల్ నమోదు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఆటోనగర్‌లో నిర్వహిస్తున్న ఈశ్రమ్ పోర్టల్‌లో నమోదు కార్యక్రమం గురువారంతో ముగిసినట్లు సిఐటియు పట్టణ కార్యదర్శి టి. లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ది కృష్ణాజిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటో మొబైల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ నమోదు కార్యక్రమం ప్రారంభించి ఐదు రోజులు అయ్యిందని ఇప్పటికి ఆటోనగర్‌లోని కార్మికులు మొత్తం 549 మంది నమోదు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ అలియాస్ అమీర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, నాయకులు బొబ్బరపల్లి ఆంజనేయులు, ఎస్.కె మొహిద్దిన్ భాష, రాజు, బోయిన వీర్రాజు, కల్వకుంట నాగరాజు, అన్నమనేడి వెంకటరమణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత అంశాలపై నివేదికలు అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా): ఈ నెల 25, 26 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రాధాన్యత అంశాలు కలిగిన నివేదికను తక్షణమే సమర్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ల సమావేశంలో జిల్లాకు సంబంధించిన ప్రగతి, ప్రధాన సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించేందుకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అట్టి సమాచారాన్ని సిద్ధం చేసి వెంటనే అందజేయాలన్నారు.రాబోయే మూడు నెలల్లో జిల్లా పంచాయతీ, మున్సిపల్, ఇరిగేషన్, డ్వామా, గ్రామీణ నీటిపారుదల విభాగం, వ్యవసాయ, మత్స్య, గహ నిర్మాణం, విద్య, వైద్య ఆరోగ్య తదితర శాఖలు నిర్వహించవలసిన ముఖ్యమైన కార్యాచరణ ప్రణాళికలు సైతం అందించాలని సూచించారు. డిఆర్‌ఓకే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జెడ్పి డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, గ్రామీణ నీటిపారుదల విభాగం అధికారి నటరాజన్, రోడ్లు భవనాలు ముఖ్య కార్యనిర్వహణ అధికారి లోకేష్, డిపిఓ జే అరుణ, డీఈవో పీవిజె రామారావు, డీఎస్ఓ వి పార్వతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బి సుధారాణి ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ వి మంజువాణి, సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ కె రేవతిల బందం మండలంలోని రేకనూరు, బందలాయి చెరువు, ఎడ్ల లంక గ్రామాలలో మామిడి తోటలను గురువారం సందర్శించి రైతులకు సమగ్ర యాజమాన్యంపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇందులో భాగంగా గ్రామాలలో ప్రదర్శన క్షేత్రాలను నిర్వహించి పండు ఈగ లింగాకర్షిత బుట్టలను రైతులకు అందజేశారు. ఈ సమయంలో తల్లి పురుగు కాయలో గుడ్డు పెడుతుందని, ఆ గుడ్డు పొదిగి గొంగళి పురుగు గా మారి కాయ లోపల భాగాన్ని తినేస్తుందని కో కోశస్త దశ కోసం కాయకు కన్నం చేసి బయటకు వస్తాయని, తద్వారా కాయ పూర్తిగా పాడై దిగుబడి నాణ్యత తగ్గిపోతుందని వివరించారు. ఎకరానికి ఐదు లింగాకర్షణ బుట్టలను పెట్టుకోవాలని, వాటిని ఐదు



లింగాకర్షక బుట్టల ఏర్పాటుపై రైతులకు శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్తలు

అడుగుల ఎత్తులో పెట్టాలని, పండు ఈగ లింగాకర్షక బుట్టలను ఆడపురుగు హోరుమోను కలిగి మగ ఈగ పురుగును ఆకర్షించి సంపర్కం జరగకుండా ఆపుతాయని, పండు ఈగ బుట్టలను ఎలా అమర్చుకోవాలో నైపుణ్య ప్రదర్శనలు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో వేకనూరు వి ఏ ఏ పవన్,పాల్గొన్నారు



కాగిత వెంకట్రావుకు నివాళుర్పిస్తున్న తనయుడు, ఎంఎల్ఎ కృష్ణప్రసాద్

కాగిత వెంకట్రావుకు ఘన నివాళి

ప్రజాశక్తి గూడూరు : మాజీ ఎమ్మెల్యే, కాగిత వెంకట్రావు 73వ జయంతి సందర్భంగా గురువారం గూడూరు మండలం గూడూరు ప్రధాన సెంటర్లో టిడిపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కట్ట మనేశ్వరరావు,సిరివెళ్ల శ్రీను, గొరిపత్తి ఫణి రాజు,కటకం నాగమల్లేశ్వర రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** పెడన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ టీటీడీ చైర్మన్, మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు కాగిత వెంకట్రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో అయన తనయుడు, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎథిక్స్ కమిటీ చైర్మన్‌గా బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2025-26 సంవత్సరానికి ఎథిక్స్ కమిటీ చైర్మన్‌గా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ నియమితులయ్యారు. గురువారం ప్రభుత్వం అసెంబ్లీ కమిటీలను ప్రకటించింది. అసెంబ్లీ రూల్స్ కమిటీ చైర్మన్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, పిటిషన్ల కమిటీ చైర్మన్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఎథిక్స్ కమిటీ చైర్మన్‌గా తనను నియమించినట్లు బుద్ధ ప్రసాద్ తెలిపారు. అదేవిధంగా ప్రివిలేజ్ కమిటీ చైర్మన్‌లుగా పితాని సత్యనారాయణ, ప్రభుత్వ హామీల కమిటీ చైర్మ న్‌గా కామినేని శ్రీనివాసులను నియమించినట్లు చెప్పారు.

సిమెంట్ రహదారి నిర్మాణం ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : మండల కేంద్రమైన మోపిదేవి గ్రామంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌లో సిమెంట్ రహదారి నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. ఆర్టీసీ నిధులు 6 లక్షల రూపాయల వ్యయంతో ఈ సిమెంట్ రహదారి నిర్మాణ పనులను మొదలుపెట్టారు. ఈ రహదారి నిర్మాణ పనులను అవనిగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ కొక్కిలిగడ్డ హనుమంతరావు పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో సిమెంట్ రహదారి నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్ కి సూచించారు. అనంతరం మాట్లాడుతూ మోపిదేవి బస్టాండ్ లో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.బస్టాండ్ నేమ్ ప్లేట్ ని కూడా మార్చి కొత్త నేమ్ బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్టీసీ ఏఈ సుభాని పాల్గొన్నారు.





చెత్త సేకరణ పరిశీలిస్తున్న సర్పంచ్ కృష్ణకుమారి

చెత్త సేకరణ పరిశీలన

ప్రజాశక్తి-చల్లపల్లి : జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి కోరారు. గురువారం చల్లపల్లి ఇస్లాం నగర్, పరిసర కాలనీల్లో చెత్త సేకరణ ప్రక్రియను సర్పంచ్, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావులు పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్తలను ఎట్టి పరిస్థితిలో కలపకుండా వేర్వేరుగానే ఉంచాలని స్పష్టం చేశారు. ప్రతి ఇంట్లో రెండు డస్ట్ బిన్స్ ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇళ్ల వద్ద చెత్త డబ్బాల్లో చెత్తను తడి చెత్త పొడి చెత్తగా విభజించటంపై నివాసితులకు అవగాహన కలిగించారు. అలాగే బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరారు. ప్రజలు తమ ఇంటి పన్నులు, కుళాయి ఫీజులు తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, శానిటరీ ఇన్ స్పెక్టర్ సూర్య ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దృశ్యం

తాగునీరు అందించాలని నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక శ్రీకాళహస్తి కాలనీ ఏర్పాటు చేసి 20 సంవత్సరాలు గడిచినా ఇంతవరకు కాలనీలో సరైన మంచినీటి సౌకర్యం లేకపోవడం సిగ్గు చేటని సిపిఎం మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి అన్నారు. గురువారం శ్రీకాళహస్తి కాలనీలోని సచివాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో తాగునీటి కోసం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారులు ఎప్పటికప్పుడు ట్యాంకర్లతో అరకొరగా నీళ్లు ఇచ్చి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. పైపులైన్లు వేసిన తర్వాత కూడా నీటి సరఫరా జరగని కారణంగా ప్రజలు వేసవికాలంలో తాగునీటికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లంకా సురేంద్ర, ఆర్ కొండ, ఎం.మంగమ్మ, బి.లక్ష్మి, ఎం.లోకేశ్వరి, భవాని, రంగారావు, ఎ వెంకటేశ్వరరావు, ఎస్ క్రీస్తురాజు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి చెరువులు పరిశీలన

ప్రజాశక్తి-చల్లపల్లి : గ్రామ ప్రజలకు రక్షిత మంచినీటి పథకం ద్వారా తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు మాజేరు పంచాయతీ కార్యదర్శి పిట్టు రాంబాబు తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రతివారం మంచినీటి ట్యాంకులను శుద్ధి చేసే కార్యక్రమాన్ని రాంబాబు చేపట్టారు. మాజేరు మంచినీటి ట్యాంక్ పరిసర ప్రాంతాలను సర్పంచ్ లక్ష్మీ నాంచారమ్మ, పాలకవర్గ సభ్యుల సమన్వయంతో శుభ్రపరచడం, పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలకు సురక్షితమైన తాగునీటిని అందించే చెరువులు శుభ్రపరచడం, మంచినీటి ట్యాంక్ ని శుభ్రపరిచి మంచినీటిని క్లోరినేషన్ చేయడం లాంటి కార్యక్రమాలను చేపడుతున్నామని రాంబాబు వివరించారు.



'పది' స్పాట్ వాల్యుయేషన్‌కు మినహాయింపునివ్వాలి

డిఇఒకు యుటిఎఫ్ వినతి



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: దీర్ఘకాలిక జబ్బులు, సుదూర ప్రాంతాల వారికి, 60 సంవత్సరాల వయసు నిండిన వారికి, గర్భిణీలు, వికలాంగులు, బాలింతలకు పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్ నుండి మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని విద్యా శాఖ కార్యాలయంలో డిఇవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎ.గోపాలకృష్ణ, వి.కొండలరావు, ఎం.శ్రీనివాసరావు, ఎస్.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

కుక్క దాడిలో బాలునికి గాయాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీ యోగేశ్వరాలయం సమీపంలో గురువారం కుక్క చిన్నారిపై స్వైర విహారం చేసింది. గతంలో ఈ కుక్క వల్ల అనేకమంది పిల్లలు గాయాల పాలయ్యారు. తాజాగా దేవాన్ష్ అనే మూడు సంవత్సరాల బాలుడు ఆడుకుంటుండగా వెంబడించి కరవడంతో తీవ్ర గాయాలయ్యాయి. అరచేయిలో కుక్క పన్ను దిగబడి వెనకవైపు దిగింది. స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో బాలుడికి చికిత్స చేయించారు. తక్షణం కుక్కల బెడద నుంచి తమను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ నందిగామ కార్యక్రమంలో భాగంగా నందిగామ మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు గురువారం ఉదయం సైకిల్ తొక్కలు. నందిగామ పట్టణంలో పలు ప్రాంతాల్లో శానిటేషన్ డ్రైనేజీ క్లీనింగ్ చేస్తున్న పారిశుధ్య కార్మికుల పనితీరును పరిశీలించారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ నందిగామ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. గహాల్లో ఉన్న తడి , పొడి చెత్తను విడివిడిగా శానిటేషన్ సిబ్బందికి అందించాలని సూచించారు. అలాగే తమ గహాలతో పాటు చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

చైర్మన్, కమిషనర్లకు సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ ఇవి రమణబాబులకు గురువారం సన్మానించారు. వాకర్స్ కోరిన వెంటనే వాకింగ్ ట్రాక్ పక్కన వీధి లైట్లు, పార్క్ శుభ్రం చేయించిన ఛైర్ పర్సన్ మండవ కష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ రమణకు వాకర్స్ అసోసియేషన్ నాయకులు సన్మానం చేశారు.

అన్నదానం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బి కాలనీ వద్ద నూతనంగా నిర్మాణం జరుగుతున్న సాయిబాబా గుడి వద్ద గురువారం సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామమోహన్ రావు (గాంధీ) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా మందిరం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణప్రసాదు గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరు గురు లబ్ధిదారులకు రూ.4,91,781లు మంజూరయ్యాయి. వీటితో పాటు మరో ముగ్గురికి ఎల్ఓసిలు కూడా మంజూరయ్యాయి. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఎమ్మెల్యే వారి కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కుల రూపంలో ఎంఎల్ఏ అందజేశారు.

స్థానిక సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం



ఆందోళనలో పాల్గొన్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ప్రజా చైతన్య యాత్రలో వచ్చిన సమస్యలపై గ్రామ సచివాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో గురువారం గ్రామస్తులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు పది నెలల అవుతున్నప్పటికీ స్థానిక సంస్థలు పరిష్కరించిన దాఖలాలు లేవన్నారు. విద్యుత్ అదనపు ఛార్జీలు ముక్కు పిండి వసూలు చేయడం దారుణం అన్నారు. గ్రామంలో కుక్కలు, కోతుల సమస్య తీవ్రతరంగా ఉందని ఎన్నోసార్లు గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించినా ఉపయోగం లేదన్నారు. ఆటోనగర్‌లో ఉన్న ఫ్యాక్టరీల నుండి వచ్చే కాలుష్యం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, అంతేకాకుండా భూగర్భ జలాలు సైతం కలుషితం అయ్యాయని తక్షణమే ప్రజల ప్రాణాలకు హాని కల్పించే పరిశ్రమలను మూసివేయాలని డిమాండ్ చేశారు. సాయి నగర్‌లో ఇళ్లకు తక్షణమే ఇంటి పట్టాలను ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయ జూనియర్ అసిస్టెంట్ షేక్ నాగుల్ మీరాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్‌మియా, కోట రవికుమార్, దంతాల రాజేశ్వరి మహిళలు గిరిజ, నాగలక్ష్మి, తిరుపతమ్మ, భువనేశ్వరి, చల్లా సైదమ్మ, మంగమ్మ, వీరమ్మ, అనూష, వీర కుమారి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మండలంలోని బూదవాడ గ్రామంలో నాయకులు పర్యటించి ఉపాధి హామీ కూలీలు, పంచాయతీ కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. ఉపాధి హామీ కార్మికులకు డబ్బులు చెల్లించడం లేదని, కనీస సదుపాయాలు కల్పించాలని ఉపాధి కార్మికులు కోరారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం 21 వేలు ఇవ్వాలని పంచాయతీ కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.సోమేశ్వరరావు, కోట. కష్ణ, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో నీటి సమస్యను గుర్తించారు. చైతన్య నగర్ నేతాజీ నగర్ వాసులకు మంచినీరు కొండపైకి సక్రమంగా రావడంలేదని, బోరు పంపును మరమ్మతు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం మహేష్, కుశల్ కుమార్, లక్ష్మీ, దుర్గ, రాజు, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎపి డైలీ అవుట్‌లెట్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: హట్సన్ ఆగ్రోప్రొడక్ట్ లిమిటెడ్, ప్రముఖ ప్రైవేట్ రంగం డైరీ కంపెనీ భీమవరంలో నాలుగు వేల హెచ్ఏపీ డైలీ అవుట్లెట్‌ను ప్రారంభించిందని సంస్థ ఇంఛార్జి కె.కరుణ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులకు నేరుగా ఉన్నతమైన నాణ్యత, తాజా డైరీ ఉత్పత్తులను అందచేయడంలో కంపెనీ వారి నిబద్ధతను ఈ ముఖ్యమైన విజయం సూచిస్తోందని తెలిపారు. హెచ్ఏపీ డైలీ ఎక్స్‌క్లూజివ్ స్టోర్స్ కంపెనీ యొక్క రీటైల్ విస్తరణ వ్యూహంలో భాగంగా ఉందని అన్నారు. అరుణ్ ఐస్ క్రీమ్‌లు, ఆరోక్య, హనోబర్ సహావిస్తత శ్రేణి బ్రాండ్స్‌ను అందిస్తుందని తెలిపారు. ఈ స్టోర్స్ ఐస్ క్రీమ్‌లు, తాజాపాలు, పెరుగు, మజ్జిక, పనీర్, యోగర్ట్, చాకొలెట్స్, జ్యూసెస్, వెన్న ఇంకా ఎన్నింటినో విక్రయిస్తుందని అన్నారు. ప్రత్యక్ష వినియోగదారు సేల్ మాత్రమే కాకుండా, తమకు సమీపంలో ఉన్న రిటైల్ అవుట్‌లెట్స్‌కు కూడా సరఫరా చేస్తాయని తెలిపారు.

బార్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ 2025-26 సంవత్సరానికి ఈ నెల 27న ఎన్నికలు నిర్వహించుటకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి అన్నెపాగ సుందర రావు, ప్రధాన కార్యదర్శి పదవికి మెట్టెల ఆంజనేయులు, ఉపాధ్యక్ష పదవికి డి.నాగేశ్వరరావు, మహిళా కార్యదర్శి యమ్. ప్రతిభ నామినేషన్ దాఖలు చేశారు. ఈ పదవులకు మరెవరు నామినేషన్ దాఖలు చేయకపోవడంతో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా అన్నెపాగ సుందరరావు, ప్రధాన కార్యదర్శిగా మెట్టల ఆంజనేయులు ఏకగ్రీవం అయ్యారు. గురువారం ఎన్నికల ఆఫీసర్ అభ్యర్థులుకు డిక్లరేషన్ ఇచ్చారు. ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ ఆఫీసర్‌గా సీనియర్ న్యాయవాది కే మార్షల్ స్టాలిన్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్‌గా కే.శ్రీనివాసరావు వ్యవహరించారు. గెలిచిన అధ్యక్ష కార్యదర్శులకు సీనియర్ న్యాయవాదులు ఇ.వి.జగన్నాధరావు, బి.వెంకట రామయ్య, కాసరగడ్డ నాగేశ్వరావు, గుంటక లక్ష్మీనారాయణ, టీ ఎల్ నరసింహారావు, పూల నాగరాజు, రావూరి లక్ష్మీనారాయణ, శ్యామల నరసింహారెడ్డి అభినందనలు తెలిపారు.





కవికాలమ్

కవితా పతాక

మానవ జీవన భావోద్వేగాలకు
ఆకాశమే సరిహద్దు కదా!
మధనతో మోసులెత్తే కవిత్వమంటే
రసానుభూతుల
సముచ్ఛయమే కదా!
లోలోపలి పొరలలోని ఒకానొక కదలిక
వాక్యాలుగా అల్లుకొని
ఎగిరొచ్చి భుజం పైన వాలి
చెవిలో ఏదో చెబుతుంది!
ఆపై కనుపాప విశాలమై లోచూపొకటి
రెక్కవిప్పుతుంది.
వేనవేల అనుభవాలు
ఒక్కసారిగా అందివస్తాయి
ఊహలను..ఉద్వేగాలను
మౌనాలను.. త్యాగాలను
దూఖాలను.. గాయాలను
నమోదు చేస్తూ పోతుంది
కవిత్వమంటే మనమీద ప్రసరించే కవుల
అంతరంగం కాంతేకదా!
అపరిచిత ప్రపంచాన్ని
దృశ్యమానం చేసి
తెలిసీ తెలియనితనాన్ని
నగ్నంగా నిలబెట్టి
నిలువెత్తు యాంత్రితలో కాసింత
సున్నితత్వాన్ని నింపి
మహా మహోద్వేగాలకు కవిత్వం
ఏతాములెత్తినపుడు
కవితోత్సవాలు మహాపర్వాలేకదా!
మట్టిపొరలను చీల్చుకొని
తననితాను చిగుర్చుకుని
కవిత్వంగా వికసించిన
అక్షరాలను తాకి చూడు
ఒక ప్రాణ స్పర్శను
తప్పక పోల్చుకుంటావు!

నేడు ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా

- శారద ఆవాల,
9295601447

దళారీ ఇంటి ముందు మిర్చి రైతుల ఆందోళన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గంద్రాయి గ్రామానికి చెందిన 15 మంది సన్నకారు మిర్చి రైతుల వద్ద 190 క్వింటాళ్లు సుమారు 23 లక్షల రూపాయల మిర్చి పంటను గ్రామానికి చెందిన దళారి మైనేని రామ్‌సాగర్ కొనుగోలు చేశారు. పది రోజుల్లో రైతులకు డబ్బులు ఇస్తానని చెప్పి 50 రోజులు అవుతున్నప్పటికీ డబ్బులు ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గత నెల 10వ తేదీ నుండి రామ్ సాగర్ కనపడటం లేదంటూ భార్య మైనేని చైతన్య చిల్లకల్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఈ ఫిర్యాదు పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా రైతులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మిర్చి పంటపై ఎకరానికి లక్ష రూపాయలు నష్టపోయామని అయినప్పటికీ పండిన పంట అమ్మితే కొంతైనా నష్టం పూడ్చుకోవచ్చని అనుకున్నామని కానీ తమకు మిర్చి పంటను కొన్న సాయిరాం తమకు డబ్బులు ఇవ్వకపోవడంతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ సందంగా తమ పని ఉందన్నారు. ఎన్నోసార్లు తమకు డబ్బులు ఇవ్వాలని అడిగినప్పటికీ లెక్క చేయకపోవడంతో రామ్ సాగర్ ఇంటి వద్ద బుధవారం రాత్రి పురుగుమందు డబ్బాలతో ఆందోళన చేపట్టారు. దళారి డబ్బులు ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకోవడం తప్ప మరోమార్గం లేదని అధికారులు జోక్యం చేసుకొని తమకు డబ్బులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న చిల్లకల్లు ఎస్సై టీ సూర్య శ్రీనివాస్ సంఘటన స్థలం వద్దకు వచ్చి రైతులతో మాట్లాడి ఆందోళన విరమింపచేశారు.



బాధిత రైతులకు న్యాయం చేయాలి

బాధిత మిర్చి రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని రైతు సంఘం నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, ఎం సోమేశ్వరరావు, కోట కృష్ణ కోరారు. మండలంలోని గంద్రాయి గ్రామంలో గురువారం బాధిత రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా రైతులకు రావాల్సిన డబ్బులు, అమ్మిన పంటల గురించి, పంట పెట్టుబడి, కౌలు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట చేతికంది అమ్మిన తర్వాత తమకు డబ్బులు వస్తాయని ఆశతో ఉన్నామని ఇలా జరుగుతుందని అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు ఇవ్వాల్సిన డబ్బులు సైతం వడ్డీకి తీసుకొచ్చి మరి చెల్లించామని తమకు ఈ డబ్బులు రాకపోతే ఆత్మ హత్యలే శరణ్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు లింగనబోయిన నరసింహారావు, మార్తి గోపి, తెల్లగొర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.